



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక






సంతను జెడ్పీటీసీ ప్రారంభం



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్ పాక గ్రామంలో సర్పంచ్ తొట్ల లక్ష్మి ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారాంతపు సంతను గురువారం జెడ్పీటీసి గొర్రె సాగర్ ప్రారంభించారు. ప్రజలు సంతను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టేకోల్ల రమేశ్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టేకోళ్ళ రాజు, మహిళా మండల అధ్యక్షురాలు ఈర్ల మాల్లక్క వార్డు సభ్యులు ఎండీ సందాన్, తొట్ల రమేష్, నూక రాజు, కృష్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో పవన్ కళ్యాణ్ సందడి..



నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ నిట్‌లో గురువారం స్ప్రింగ్ స్ప్రే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ రావడంతో పండగ వాతా వరణం నెలకొంది. ఒకవైపు విద్యార్థులు, మరోవైపు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ రాకతో నిట్ ప్రాంతం సందడిగా మారింది. మాటల మాంత్రికుడిగా పవన్ కళ్యాణ్ మాట లు వినడానికి అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య ప్రారంభ వేడుకలు మొదలయ్యాయి. నిట్ స్ప్రింగ్ స్ప్రే వేడుకలు ఒక ఎత్తు అయితే పవన్ కళ్యాణ్ రాక వేడుకలకు మరింత ఉత్తేజాన్ని నింపింది. దాదాపు 40 నిమిషాల పాటు పవన్ కళ్యాణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.



ప్రభుత్వ భూముల్లో వెంచర్లు చేయొద్దు

- తహసిల్దార్ సతీష్‌కుమార్

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ భూముల్లో వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. గురువారం గాంధీనగర్ గ్రామాన్ని పరిశీలించారు. ప్రభుత్వ భూముల్లో రియల్ దందా అనే వార్తకు రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసిన బండ రాళ్లను పీకి వేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ కావని ఎవరైనా రిజిస్ట్రేషన్ దొంగ చాటుగా చేపించినట్లు తెలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో వెంచర్లు చేసిన సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ఐ రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 18న ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

- జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ఈనెల 18న ప్రపంచ వారసత్వ ఉత్సవాలు ప్రపంచ గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామప్ప దేవాలయంలో జరుగనున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యను రోషన్ స్వాయ్, డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, వరంగల్ మేనేజర్ టి బుచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈనెల 18వ తేదీన ఇంటర్నేషనల్ మోనుమేంట్స్ , సైట్స్,వరల్డ్ హెరిటేజ్ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయంలో జరగనున్న ఉత్సవాలపై కలెక్టర్‌తో వారు చర్చించారు. 125 అడగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 300మంది తరలింపునకు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలన్నారు.



భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి-3లో భూములు కోల్పోతున్న కొండంపల్లి భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని భూపాలపల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం సర్పంచ్ కుమారస్వామి అధ్యక్షతన కొండంపల్లి గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సింగరేణి ఓసి త్రీ కి కావలసిన 126 ఎకరాల భూ సేకరణ జరిగిందన్నారు. భూ సేకరణకు సంబంధించిన ప్రాథమిక ప్రకటన లో ఏమైనా వివరాలు తప్పుగా ప్రచురణ అయితే వారి అభ్యంతరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలన్నారు. సింగరేణిలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. భూ నిర్వాసితులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. కొండపల్లి గ్రామాన్ని త్వరలో తరలించి పునరావాస ప్యాకేజీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం శ్రీనివాస్, డీటీ వినయ్‌కుమార్, ఆర్ఐ దేవేందర్, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట కాలువలను ఐబీ అధికారుల పరిశీలన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు పంట కాలువలను గురువారం ఐబీ ఎస్ఈ మోహన్‌రావు, డీఈ సుధా, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి పరిశీలించారు. పంట కాలువల తూములు సక్రమంగా లేకపోవడం వల్ల చివరి ఆయకట్టు రైతులకు నీరు అందడం లేదన్నారు. తూములు వాటి షెటర్లు చిలుంపట్టి ఉన్నాయని షట్టర్లు పైకి కిందికి లేవడం లేదన్నారు. దీంతో సక్రమంగా నీళ్ల బయటికి పోవడం లేదన్నారు. రైతులు పండించే పంట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా కృషి చేస్తామన్నారు. పంటలను ఎండిపోనివ్వమని రైతులకు హామీ ఇచ్చారు. త్వరగా పనులు ప్రారంభిస్తామన్నారు. రైతుల సమస్యలు ప్రజాప్రతినిధులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహ ఆవిష్కరణకు

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : సీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు/సుబేదారి/వరంగల్

ఏప్రిల్ 14న అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 300 మంది అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరయ్యే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ ని యోజకవర్గం నుంచి 6 బస్సులతో ప్రజలను తరలిం చాలని అన్నారు. మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలు చేరుకునేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఆ రోజు టిఫిన్, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి బస్సులో పోలీస్ అధికారి, ప్రభుత్వ అధికారిని నియమించి బాధ్యతలు అప్పగించాలన్నారు. బస్సు తిరిగి మండల కేంద్రాలకు చేరే వరకు జిల్లా స్థాయిలో మానిటరింగ్ చేయాలని అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ త్వరలో ప్రారంభిస్తారని, అవసరమైన ఏర్పాట్లు జిల్లాలో పూర్తి చేయాలని తెలిపారు. రెండవ విడత కింద ఎంపిక చేసిన 3.38లక్షల లబ్దిదారులలో మరణిం చిన వారి నామిని వివరాలు సేకరించి వారికి గొర్రెల యునిట్లు పంపిణీ చేయాలని అన్నారు. రెండవ విడత గోర్రెల పంపిణీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ లబ్దిదారున్ని వాటా సేకరించాలని, గోర్రెల కోనుగోలు కోసం వెళ్ళెందుకు సీనియర్ అధికారి నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, ఆర్డీవో శ్రీనివాస్, ములుగు కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ వైవీగణేష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతిపై పలు సూచనలు చేశారు. గొర్రెల పంపిణీపై మండల ప్రత్యేక అధికారులు, సోసైటి



సభ్యులు, లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు 7 రోజుల్లో పూర్తి చేయాలని, లబ్దిదారుల నుండి వాటా సేకరణ ప్రారంభించాలని తెలిపారు. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజల తరలింపులో స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందులో పాల్గొనే ప్రజల వివరాలు సేకరించాలని, ప్రతి మండల పరిధిలో వెళ్ళి బస్సులో అవసరమైన స్నాక్స్, వాటర్ బాటిల్, బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో ఉదయం 6గంటల వరకు బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 తేదిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. 14న అంబేద్కర్ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ ప్రదర్శన కోసం ఏర్పాటు చేయాలన్నారు. జెడ్పీ సీఈఓ ప్రసన్నారాణి, డీపీఓ వెంకయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డి వి హెచ్ ఓ విజయభాస్కర్, ఆర్టీసీ ములుగు కంట్రోలర్ ప్రభాకర్ పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌వో వాసుచంద్ర, పరకాల ఆర్‌డీవో రాము, డీఆర్‌డీఎ పీడీ శ్రీనివాస్, ఎంసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నిర్మల,ఆర్‌టివో పురుషోత్తం, ఎంపీడీఓ రవిబాబు, తదితర అధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీవత్స కోట కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ త్వరలో ప్రారంభిస్తారని, దానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు









జిల్లాలో పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. రెండవ విడత క్రింద ఎంపిక చేసిన 3.38 లక్షల లబ్దిదారులలో మరణించిన వారి నామిని వివరాలు సేకరించి వారికి గొర్రెల యునిట్లను పంపిణి చేయాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజల తరలింపు సంబం ధించి స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాల్గొనే ప్రజల వివరాలు ఏప్రిల్ 10 నాటికి సేకరించాలని, ప్రతి మండల పరిధిలో వెళ్ళి బస్సులో అవసరమైన స్నాక్స్, వాటర్ బాటిల్, బ్రేక్ ఫాస్ట్ స్థానిక తహసిల్దార్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, ఆర్డీఓ మహేందర్ జి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజలంతా మెరుగైన ఆరోగ్యంతో జీవించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివజ్యోతి

నవతెలంగాణ - ములుగు

ప్రజలంతా మెరుగైన ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివ జ్యోతి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనల మేరకు గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రభుత్వ ఆస్పత్రులు, ములుగులో నెలకొన్న సమస్యలపై అవగాహన సదస్సు, మెడికల్ క్యాంపు నిర్వహించారు. పివిపి లలితా శివ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనే ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని



జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన థీమ్ హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో ముందుకెళ్తున్నారన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సార్స్, మలేరియా, ఎయిడ్స్, కోవిడ్-19 వంటి ప్రాణాంతకమైన అంటూ వ్యాధులను అరికట్టడానికి కృషి చేస్తుందన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు రక్షిత మంచినీటి సరఫరా అత్యవసర సమయంలో ఆరోగ్యకరమైన అంశాలపై కోఆర్డినేషన్ వాతావరణం లో వచ్చే మార్పులను అధిగమించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేస్తూ పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ముఖ్యమన్నారు. కోవిడ్ -19 కారణంగా ఇటీవల ప్రపంచవ్యాప్తంగా చాలామందిలో ఆరోగ్యం పై శ్రద్ధ పెరిగిందన్నారు. అనంతరం ఇన్ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి టి మాధవి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి జగదీశ్వర్, బార్ అసోసియేషన్ ములుగు ప్రెసిడెంట్ సీహెచ్ వేణుగోపాలచారి, ఏజీపీ బి చంద్రయ్య, అడ్వకేట్లు సునీల్‌కుమార్, స్వామిదాస్ రాజేందర్, రవీందర్, డాక్టర్ రఘు, డాక్టర్ గణేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆరోగ్య మేరీ పాల్గొన్నారు.

భూపాలపల్లి, గణపురంలో ఉద్రిక్తత

లారీ అసోసియేషన్ నాయకుల పరస్పర దాడులు

పోలీసులకు ఇరువర్గాల ఫిర్యాదులు

నవతెలంగాణ-గణపురం/భూపాలపల్లి

భూపాలపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు, గణపురం లారీ అసోసియేషన్ సభ్యులు పర్సపరం దాడులు చేసుకున్నట్లు సమాచారం. దెబ్బలుతిన్న గణపురం అసోసియేషన్ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బస్వరాజు పల్లి కేటీకే 8 ఇంక్లైన్, ఓసీ త్రీలో గణపురం లారీ అసోసియేషన్‌కు కాకుండా భూపాలపల్లి లారీలకు సింగరేణి యాజమాన్యం అనుమతి ఇచ్చింది. దీంతో బుధవారం రాత్రి గణపురం లారీ అసోసియేషన్ కేటీకే 8 ఇంక్లైన్, ఓసీ త్రీ వద్ద స్థానికేతర లారీలను అడ్డుకున్నామన్నారు.



ఈ విషయమై గురువారం భూపాలపల్లి జీఎం ఆఫీసు వద్ద చర్చకి రావాలంటూ గణపురం అసోసియేషన్ సభ్యులను భూపాలపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. చర్చల అనంతరం తిరిగి వస్తుండగా భూపాలపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు వారి కార్యాలయం వద్ద అడ్డగించి మహేందర్, గండ్రతి సురేందర్, సతీష్ దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని చెప్పారు. సురేందర్, సతీష్‌ను రూంలో బంధించగా.. వారు 100కు ఫోన్ చేశారని, దీంతో పోలీసులు వచ్చి కాపాడినట్లు చెప్పారు. ఈ ఘటన అనంతరం భూపాలపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు కొంత మంది మళ్లీ లారీలో వచ్చి గణపురం అసోసియేషన్ సభ్యులపై దాడి చేస్తున్న క్రమంలో అన్నం జగ్గారావు తలకు గాయాలయ్యాయి. అలాగే క్షతగాత్రులమైన తమను పరామర్శించేందుకు వస్తున్న చలపతి రావుపై రామప్ప క్వాటర్స్ వద్ద మళ్లీ దాడికి దిగినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఇటు గణపురం అసోసియేషన్ సభ్యులు గణపురం పోలీస్ స్టేషన్ లో జరిగిన ఘటన పై ఫిర్యాదు చేస్తుండగా.. భూపాలపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు భూపాలపల్లిలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం భూపాలపల్లి, గణపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి..

కృష్ణ కాలనీలో మంచి నీటి సమస్య పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి
- మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి క్రిష్ణ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కృష్ణ కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కాగా వారికి గణపతి సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ నీటి సమస్య ఉందని గత పదిహేను రోజులుగా పాలకుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో ఖాళీ బిందెలతో నిరసన తెలిపినట్టు వివరించారు. ఎన్నికల సమయంలో ఇంటికి ఇంటికి గోదావరి జలాలు నల్లా



తిప్పితే నీళ్ళే అని చెప్పి అధికారం లోకి వచ్చి ఏండ్లు గడచినా తాగునీటి కోసం ఇతర అవసరాల కోసం బిందెలు పట్టుకుని రోడ్డు మీద నిలుచునే పరిస్థితే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 15 నిమిషాలు కూడా నీళ్ళు ఇవ్వడం లేదని, అది కూడా రోజు విడిచి రోజు ఎదురు చూడాల్సి వస్తుందని అన్నారు. సింగరేణి,మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. నీళ్ల రావడం లేదని అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు. సింగరేణి మున్సిపల్ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ బోరు నీళ్ళు ప్రయివేటు కాంట్రాక్టర్లకు అమ్ముకునే శ్రద్ధ ప్రజల అవసరాల మీద ఎందుకు లేదని అన్నారు. ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వేసవి తరుణంలో ముందస్తు చర్యలు తీసుకునే కనీస అవగాహన కూడా లేదా అని ఎద్దేవా చేశారు. కాలనీ ప్రజలు ఇంటికి 10 వేల రూపాయలు వేసుకుని బోర్లు వేసుకుంటుంటే నాయకులు అధికారులు ఎందుకు ఉన్నట్టు అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి బోర్లు వేస్తున్నామని చెప్పి లక్షలాది రూపాయలు కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. వారం రోజుల్లో కృష్ణ కాలనీలో నీటి సమస్య పరిష్కరించకుంటే కాళీ బిందెలతో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందల రఘునాథ్ రెడ్డి, నాంపల్లి కుమార్, కాలనీవాసులు కమల , సులోచన, లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం'

నవతెలంగాణ - కాటారం



కాటారం మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బైక్ యాత్రలను ప్రారంభించారు. బైక్ యాత్రను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి ఉన్నదని రాజ్యాంగాన్ని, తీసివేసి మను ధర్మాన్ని తీసుకురావాలని కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ సంస్థలన్నిటినీ ప్రైవేటు పరం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ మనుధర్మ శాస్త్ర ప్రకారం వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి శూద్రులకు హక్కులు లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నదని అన్నారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి ఈ యాత్ర చేపట్టామని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, బహుజనవాదులు కందుగుల రాజన్న, బొడ్డు రాజ్ కుమార్, బీరెల్లి మహేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు గుర్రం దేవేందర్, ఆత్కూరు శ్రీధర్, సుమన్, మల్లయ్య, పోచయ్య, సారయ్య, నర్సయ్యస్వామి,రాజేందర్,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట టీపీయూఎస్ నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టిపియుఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని,ఉపాధ్యాయ బదిలీలు మరియు పదోన్నతులు వేసవిలోగా చేపట్టాలన్నారు. నూతన పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని,జీవో 317 ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లిన బాధిత ఉపాధ్యా యులకు న్యాయం చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ అన్ని హాస్పిటల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ,కేజీబీవీపీ మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. నూతన జిల్లా కేంద్రాలలో జీపీఫ్ కార్యాలయంలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దివాకరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీములకల్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పత్తి వెంకటరామిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు మారబోయిన మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లెల కరుణాకర్, వివిధ మండల బాధ్యులు శ్రీ చింతిరెడ్డి రమణారెడ్డి, బండారి రమేష్, ఎరబాటి దిలీప్, ఏదుల మనోహర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ కార్యాలయం ఎదుట మృతదేహంతో బాధితుల ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



అటవీశాఖ అధికారుల వేధింపులతోనే రాజు మతి చెందాడని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. రాజు మృతదేహంతో జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ముందు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావ్ మండలం ఎడపెల్లి గ్రామానికి చెందిన రాజు కొయ్యూరు రెంజ్ ఎంపెల్లి పరిధిలో 2009లో నాలుగున్నర ఎకరాల భూమిని సాగుచే సుకునేందుకు అప్పటి ప్రభుత్వం పట్టా ఇచ్చిందని తెలిపారు. అయితే అటవీశాఖ అధికారులు ఆ భూమిని సాగు చేసుకోనివ్వడంలేదని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వేదింపులకు గురి చేశారని తెలిపారు. దీంతో 2017లో రాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. తప్పుడు ఎలాగోలా బ్రతికించుకున్నామన్నారు. అయితే తమ భూమిని సాగు చేసుకోనివ్వాలని కలెక్టరు వినతి పత్రం ఇచ్చామని, అటవీశాఖ అధికారులకు పలు సార్లు మె బరపెట్టుకున్నా కరుణించలేదని తెలిపారు. చేసేదేమీ లేక ఎస్టీ కమీషన్ హైద్రాబాద్‌కు వెళ్లారని, అక్కడి నుంచి ఢిల్లీ కి వెళ్లి ఎస్టీ కమీషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాక బుధవారం తన భూమి వద్దకు వెళ్లగా అక్కడ కొందరు అటవీశాఖ అధికారులు రాజును ఇబ్బందులకు గురి చేసి చేయి చేసుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అటవీశాఖ అధికారుల వేదిం పులు తాలలేక మానసికంగా ఆవేదన చెందడంతో గురువారం రాజుకు తీవ్ర గుండె నొప్పి వచ్చిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అతన్ని చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకొచ్చారన్నారు. పరిక్షించిన డాక్టర్లు ఎంజీఎంకు తీసుకెళ్లాలని సూచించగా హన్మకొండకు తీసుకువెళ్తున్న క్రమంలో రాజు మతి చెందినట్లు తెలిపారు. అయితే రాజు మతికి అటవీశాఖ అధికారుల వేదింపులే కారణమంటూ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో గంటసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో సీఐ రాంనర్సింహారెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి విచారణ జరిపి మతుడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బండి సంజయ్ అరెస్ట్ పిరికిపంద చర్య : బీజేపీ

నవతెలంగాణ- కాటారం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికమని,పిరికి పంద చర్య అని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన బాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు మోలుమూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వారు మాట్లాడారు. బీజేపీ ని చూసి బీఆర్ఎస్‌కు వెన్నులో వనుకుపుడుతుందని అన్నారు. అందుకే ఈవిధంగా నేతలను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుట్రలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బండి సంజయ్ ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని ఆ పార్టీ రాజకీయంగా సమాధి అయ్యేరోజులు దగ్గర పడ్డాయన్నారు బండి సంజయ్ ని కారణం చెప్పకుండా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికే బండి సంజయ్ అరెస్ట్ అన్నారు.పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే ఓ ఎంపీకి నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. అకారణంగా అరెస్టు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండలం ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారం పట్ల అవగాహన

నవతెలంగాణ -మహదేవపూర్



మహదేవ పూర్ మండలంలోని సూరారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం అంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మసఖాలీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు గర్భిణీలు, చిన్నపిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ శోభ, ఏఎన్‌ఎం శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ





బొమ్మనపల్లిలో కమ్యూనిటీ పోలిసింగ్



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. బొమ్మన పల్లి గ్రామ ఏరియాలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలపాలని గ్రామస్తులను కోరారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఎవరు ఆశ్రయం కల్పించొద్దని, ఆశ్రయం ఇచ్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరు కూడా గుడుంబా తయారీ, అమ్మకం చేయొద్దన్నారు. గ్రామాల్లో యువత ఉన్నతంగా చదువుకోవాలని, గంజాయి,కోడి పందాల వంటి చెడు అలవాట్లకు బానిస కాకూడదని సూచించారు. ప్రజా సమస్యలపై నేరుగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని మధ్యవర్తుల దగ్గరికి వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, భద్రతా బాలగాలు పాల్గొన్నాయి.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో రూ.10లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి తాడ్వాయి గ్రామపంచాయతీకి మంజూరైన నిధులతో పనులు ప్రారంభించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుప సునీల్ ద్వారా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణ అతి ముఖ్యమైనదని ఆయన అన్నారు. గ్రామానికి రోడ్లు గ్రామ వద్ధిని దిశా నిర్దేశం చేస్తాయని ఆయన అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు ఇరుప జగన్, పిన్నింటి మాధవి, సంజీవరెడ్డి, కళ్యాణి, రఘు, మహిపాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

8న సత్యాగ్రహ దీక్ష : కోట రాజబాబు

నవతెలంగాణ-మహదేవపూర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఈనెల 8న మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నాడని, విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెష్ మండల అధ్యక్షులు కోట రాజబాబు ప్రకటనలో కోరారు.

నర్సరీని ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమల మండలంలోని లెంకలగడ్డ గ్రామపంచాయతీలో హరితాహారంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీన గురువారం ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎండాకాలంలో నర్సరీ మొక్కలు చనిపోకుండా ప్రతీ రోజు రెండుసార్లు నీళ్ళు పట్టాలని సూచించారు. అలాగే పలు అంశాలపై ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రెటరీలకు సూచనలు ఇచ్చారు.



ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-టేకుమట్ల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో అనిత అన్నారు. సోమవారం మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలో ఊరకుంట చెరువులో చేస్తున్న ఉపాధి హామీ పనులను, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీ, పల్లె ప్రకృతి వనంను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులకు వచ్చే కూలీలకు పని కల్పిస్తూ, ఎండ దెబ్బ తగలకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పని వద్ద తాగునీరు సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి, టెక్నికల్ అసిస్టెంట్ కు సూచించారు. కూలీలు నిర్ణీత సమయానికి వచ్చి కేటాయించిన పనిని పూర్తిచేసుకుని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో పెంచే మొక్కలకు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా నీళ్ల పట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో వెంట టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ ఆసిస్టెంట్ ఉన్నారు.




ఐకేపీ వీవోఏల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ జిల్లా వీఓఏలు అందరు కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కు, డీఆర్డిఓకు సమ్మె నోటీసు అందించడం జరిగింది. రూ.3900తో చాలీచాలని వేతనాలతో బతుకుతున్నామని ప్రభుత్వం నుండి 26 వేల వేతనం మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని. రూ.10 లక్షల సాధారణ బీమా అందించాలని కోరారు. వివోఏ డిమాండ్లు నెరవేరేవరకు ఏప్రిల్ 6 నుండి 16 వరకు సమ్మె నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోతే 17 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు. జిల్లా ఐకెపి వివోఏల యూనియన్ ప్రమీల చంద్రశేఖర్, అవినాష్, శ్రీశైలం, సృజన్, గీత రాజమణి, రాజన్న సునీత, స్వరూప, స్వప్న ఓదెలు, మల్లేష, తదితరులు పాల్గొన్నారు.

టీబీ పట్ల నిర్లక్ష్యం తగదు : సర్పంచ్

నవతెలంగాణ-గణపురం



టీబీ పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని చెల్పూర్ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీబీ (క్షయవ్యాధి)పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారలకు పైగా దగ్గు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి రావాల న్నారు. ఏఎన్ఎంలకు ఆశవర్కర్లకు గాని తెలపాలన్నారు. చెల్పూర్ గ్రామంను టీబి రహిత గ్రామంగా తీర్చిగిద్దడానికి ప్రజలు సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావటి రజిత. వార్డు సభ్యులు కల్లెపు రవీందర్. ఏఎన్ఎం పోచమ్మ, అనసూర్య ఆశలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిపై డిస్మిస్, సస్పెన్షన్ ఎత్తివేయాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-భూపాలపల్లి

పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజీకి భాధ్యులుగా చేస్తూ సబియా మదాహత్ అనే ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని,ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ జిల్లా బాధ్యులు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రంలో గల పదవతరగతి పరీక్ష సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్ కావడంలో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని, అది ముందస్తు పథకం ప్రకారం కిటికీ సమీపంలో కూర్చున్న విద్యార్థి, ఇన్విజిలేటర్ తన పనిలో నిమగ్నమై ఉన్న సమయం అదును చూసి బయటి వ్యక్తికి సహకరించడం వల్ల జరిగిందన్నారు. రహస్యంగా పేపర్‌ని ఫోటో తీసి వాట్సప్ ద్వారా ఇతరులకు చేరవేయడం భద్రతా వైఫల్యమే కారణమన్నారు. సాధారణంగా ఇన్విజిలేటర్‌లు పరీక్ష ప్రారంభమైన మొదటి అర్ధగంట విద్యార్థుల వివరాలు, సంతకాలు సరిగా ఉన్నాయా అని పరిశీలిస్తూ వారు కూడా ఓఎంఆర్ షీట్‌లపై సంతకాలు చేసే పనిలో నిమగ్నమైఉంటారన్నారు. ఇదే సమయాన్ని అదునుగా చూసి సదరు విద్యార్థి పేపర్ లీక్‌కు పాల్పడ్డాడని అన్నారు. సబియా మదహత్‌ను ఉద్యోగం నుండి తొలగించడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూఎస్‌పీసీ జిల్లా బాధ్యులు రాజమల్లయ్య, పి రమణారెడ్డి, రఘుపతిరెడ్డి, సేవా నాయక్, రమేష్, ఎ తిరుపతి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు

- జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా పరిధిలోని చెల్పూర్, జంగేడు, పరీక్ష కేంద్రాలను గురువారం ఎస్పీ జె సురేందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలు జరిగే విధానాన్ని అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసు కొన్నారు. పోలిస్ బందోబస్తును తనిఖీ చేసి భద్రతా పంమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్లను అనుమతించరాదని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచిం చారు. పరీక్షా కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని లోపలికి రానియ్య కుండ విధులు నిర్వర్తిం చాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, ఎవరు గుంపులు గుంపులుగా ఉండొ ద్దని సూచించారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

పీహెచ్‌సీ వైద్యులు వారి టార్గెట్లను అధిగమించాలి

- ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ,సిబ్బంది వారి టార్గెట్లను త్వరితగతిన అధిగమించాలని ఐటీడీఏ పీవో అంకిత్ ఆదేశించారు. ఐటిడిఏ కార్యాలయంలో గురువారం ఆయా ప్రాథమిక కేంద్రాల వైద్యులు, సిబ్బందితో పివో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మాత శిశు సంరక్షణ ప్రోగ్రాంలో భాగంగా పిహెచ్‌సీ వైద్యులకు మార్చి నెలలో ఇచ్చిన టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. కాగా కొన్ని పీహెచ్‌సీల నుండి అనుకొనంత మేర స్పందన లేక పోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నాయిగూడెం, వెంకటాపురం, మంగపేట, రొయ్యూరు, గోవిందరావుపేట పీహెచ్‌సీల వైద్యులు ఏప్రిల్‌లో వారి టార్గెట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వరరావు, ఐదు పీహెచ్‌సీల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భూపాలపల్లి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డిని అరెస్టుకు నిరసనగా టీపీసీ సభ్యుడు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండం శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో లీకేజీ, ప్యాకేజీ వ్యవస్థ నడుస్తుందని, చివరికి విద్యార్థుల జీవితాలతో కూడా కేసీఆర్ కుటుంబం సొమ్ము చేసుకుంటుందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశంలోనే నెంబర్ వన్ లీకేజీ ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ ప్రభుత్వం ఇంతసేపు లీకేజీ ప్యాకేజీ, నరేంద్ర మోడీ పంపే కుట్రలను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి కుట్రలు పన్ను తూ, ఒకరు 30 లక్షల మంది విద్యార్థుల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చేసిన తప్పును రూపుమాపడం కోసం బండి సంజయ్ తో కలిసి కొత్త నాటకానికి తెరలేపి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. చివరికి విద్యావ్యవస్థను కూడా తమ కుటుంబ సొంత లాభానికి వాడుకున్న వారిలో కేసీఆర్ మొదటి స్థానంలో ఉంటారని విమర్శించారు. శివసేన రెడ్డి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఖండించాలన్నారు. శివసేన రెడ్డిని బేషరతుగా విడుదల చేసేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. 30 లక్షలమంది నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవల లీకేజీ గురైన విద్యార్థులు కూడా ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఆడుతున్న రాజకీయ క్రీడలో విద్యార్థులు బలి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు తోట రంజిత్, నగునూరి రజినీకాంత్, పద్మిరాజ్, ఉడుత మహేందర్, చరణ్,కిషోర్ రెడ్డి, చుంచుల మహేష్, వెంకీ యాదవ్, శ్రీకాంత్,బడితెల ప్రసాద్,వైనాల యశ్వంత్, ఆప్పాల శ్రీనివాస్ దుర్గం ఆంజనేయులు, తోకల అరవింద్, పండుగ రమణ,దోర్నాల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలకు కారణం బండి సంజయ్ : బీఆర్ఎస్

నవతెలంగాన-చిట్యాల





తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పేపర్ లీకేజీలకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కారణమని, ఆయనను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా పేపర్ లీకేజీలకు తెరలేపారన్నారు. తెలంగాణ నిరుద్యోగులు, విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి ప్రభుత్వ పాలనను అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ మోసపూరిత మాటలను తెలంగాణ ప్రజానీకం నమ్మరని అన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీంద్రరావు, ఎంపీటీసీ పద్మ నరేందర్, ఉపాధ్యక్షుడు గుర్రపు తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, మాసు రమేష్, గుండా రవీందర్, రమణాచారి, రవీందర్, జాన్నే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

మల్హర్‌రావు : బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హనుమాన్ సెంటర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పదవతరగతి పేపర్స్ లీకేజీల ప్రధాన సూత్రదారి బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్‌రావు, తాడిచర్ల ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బూడిద మల్లేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య , మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు సాంబయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బూడిద సదానందం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నార మల్ల నవీన్ , నాయకులు పాల్గొన్నారు.



10న విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ : కన్స్యూమర్ ఫోరమ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 10న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో విద్యుత్తు వినియోగదారుల లోకల్ కోర్టును నిర్వహిస్తున్నట్లు కన్స్యూమర్ ఫోరమ్ చైర్మన్ పి సత్యనారాయణ అన్నారు. గురువారం సిజిఆర్ఎఫ్ సత్యనారాయణ విలేకర్లతో మాట్లాడుతూ మండలానికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు నేడు వెంకటాపురం మండలంలో నిర్వహించే లోకల్ కోర్టులో తమ సమస్యలను రాతపూర్వకంగా ఇచ్చి పరిష్కారించుకోవాలని అన్నారు. వినియోగదారుల సమస్యలను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాతపూర్వకంగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యుత్తు పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు వాడకాని కన్న హెచ్చు మొత్తంలో వచ్చిన బిల్లుల సవరణ, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు తదితర వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.



జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జూకల్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఏలమద్రి చిరంజీవి తండ్రి ఎలమద్రి బిక్షపతి ఇటీవల మృతిచెందగా గురువారం జెడ్పిటిసి సాగర్ మృతుడి ఫోటోకు పూలమాలేసి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ పుట్టపాక మహేందం, ఎంపీటీసీ జంబుల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కొడారి రవి, ఉపసర్పచ్ చాడ ఆనంద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం మహేందర్, నాయకులు స్వామీ దాస్ వెంకటేష్, కవాటి రవి, నల్ల తిరుపతిరెడ్డి కుసుంబా శ్రీను, ఎలమద్రి తిరుపతి, ఒదేలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదోవతరగతి పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తూర్పు రజనీకాంత్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజు 10 నిమిషాలకే వాట్సాప్ లో పేపర్ ప్రత్యక్షమవడం పలు అనుమానాలకు తావి స్తుందని ఆరోపించారు. ఆ ఘటన మరువకముందే హిందీ పేపర్ కూడా లీకేజ్ అవ్వడం విద్యార్థి లోకాన్ని నిర్ఘాంత పోయేలా చేసింద న్నారు. పేపర్ లీకేజీ తో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి దోషులను కఠి నంగా శిక్షించకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్రంలో పేపర్ లీకేజీ ఘటనలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా ఏదో రకమైన గొడవలు సృష్టించి దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి బీజేపీ యత్నిస్తోందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంపై నెగ్గలేమని కుతంత్రాలకు తెరలేపుతున్నారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉన్నంత కాలం ప్రజలు ఎవరు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.

మిత్రుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధి శాత్రజ్‌పల్లిలో ముంజ దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మల్లారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనిచ్చారు. మిత్రులు లింగన్నపేట ఫర్మలేన, సాగర్ చైతన్య. ఏ బంటు, రాజేష్ మొగిళి శ్రీకాంత్ దేవర, రమేష్, కటకం రాజేష్, గుండా కృష్ణ, ఇప్ప దేవేందర్, కోట సాయిరాజ్, సిద్ధం కోటేష్, మెచినేని విష్ణువర్ధన్, కిషన్, మహేందర్ సతీష్, రాకేష్, అఖిల్, వినోద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రంను వైఎస్సార్‌టీపీ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎండల తీవ్రత బాగా ఉందని ప్రజలుఎండ దెబ్బ నుండి విముక్తి కలగడానిక చలివేంద్రాలు దోహదపడతాయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీష్మచారి, ప్రభాకర్, రవి, క్రాంతి రమేష్, రాజేష్ రాజు నరేష్ , తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సింగరేణి ఓసీపీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల ముం దస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కొద్ది రోజులుగా పెరుగుతున్న ఎండ తీవ్రతకు పనులు చేయలేక వారు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపుయాదవ్, పీక కిరణ్, బూడిద తిరుపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోల్‌బెల్ట్ ఏరియాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువయ్యాయని, కార్మిక సంక్షేమం దృష్ట్యా యాజ మాన్యం ముందస్తు చర్యలను తీసుకోవాలని కోరారు. బొగ్గు ఉత్పత్తిపై మాత్రమే దృష్టి పెట్టకుండా కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని అన్నారు. వారు పనిచేసే చోట్ల రెస్ట్ రూం సెంట ర్స్ ఏర్పాటు చేయాలని, అన్ని ఏరియాలో షెల్టర్లు ఏర్పాటు చేయా లని అన్నారు. కార్మికులు బయటకు వచ్చినప్పుడు రెస్ట్ తీసుకు నేందుకు రెస్ట్ షెల్టర్లు, కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ ఓసిపి కంపెనీలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఒక్కో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



మత్స్య శాఖ కొండాపూర్ అధ్యక్షుడిగా కృష్ణ స్వామి

నవతెలంగాణ-గణపురం

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కొండాపూర్ అధ్యక్షునిగా చాడ కృష్ణస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా శ్రీనివారావు తెలిపారు. గురువారం కొండాపురం మత్స్యశాఖ కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా శామంతుల కుమారస్వామి. కార్యదర్శిగా మామిడి చిరంజీవి, కార్యవర్గ సభ్యులు గా పాశం రాము, దొంతుల మహేందర్, తాళ్ల దేవేందర్, మోటం వెంకన్న, దండవేణి రవి, మామిడి బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యా వర్గాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారి రావిశెట్టి అవినాష్ ముదిరాజ్ మ హాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య అభినందించారు. మామిడి సారయ్య, మామిడి సర్వేషం, బొల్లా బాలకృష్ణ, మత్స్యశాఖ సిబ్బంది మట్టెపల్లి రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు



బీరెల్లి- కామారంలో మంచినీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బీరెల్లి- కామారంలో గత కొన్ని రోజుల నుండి నీటి సమస్య ఉండడంతో, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ స్థానిక సర్పంచ్ జాజ చంద్రం, అధ్యక్షతన మంచినీటి సమస్యను పరిష్కరించారు. ఇక్కడ కొన్ని బోర్లు మరమ్మత్తు ఉండడంతో వాటిని మరమ్మతి చేయాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. స్థానిక సర్పంచ్ జాజ చంద్రం మాట్లాడుతూ బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మంచి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ భాషబోయిన రమేష్, పంచాయతీ కార్యదర్శి, చందులాలాల్, కరోబార్ పుల్లయ్య, సీనియర్ నాయకులు సదానందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-వాజేడు



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం చీకుపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. సర్పంచ్ కోరం సమ్మక్క పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి కంటి వెలుగును ప్రారంభించారు. అనంతరం కంటి సమస్య బాధితులకు కంటి పరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి సరిత, వైద్యాధికారి కొమరం మహేం దర్, సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు,శేఖర్,కంటి వెలుగు డిఇఓ ప్రశాంత్ రాహుల్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




గణపురం : ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని కర్కపల్లి సర్పంచ్ పోట్ల నగేష్. గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి. అన్నారు. గురువారం కర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేసుకుని కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు చేస్తారన్నారు.



మహదేవపూర్ : పలిమెల మండలం సర్వాయి పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ఎంపీపీ బుచ్చక్క గురువారం ప్రారంభించారు. ఎంపిడివో ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్, వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ, వరంగల్
శుక్రవారం 7 ఏప్రిల్ 2023





పాఠశాల అటెండర్‌పై తేనెటీగల దాడి

నవతెలంగాణ-కాశిబుగ్గ


ఉదయం పాఠశాలను శుభ్రం చేస్తున్న అటెండర్‌పై తేనెటీగలు దాడి చేసిన సంఘటన గురువారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నెలకొంది. స్థానికులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కలకోట వెంకటయ్య అనే వ్యక్తి ప్రైవేట్ అటెండర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం పాఠశాలను శుభ్రం చేస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో వెంకటయ్య కు తీవ్ర గాయాలవడంతోహెచ్ఎం వీరస్వామి పాఠశాలకు చేరుకొని వెంకటయ్యను ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయించారు. పాఠశాల ఆవరణలోని చెట్టుపై 3నెలలుగా తేనెతుట్టేను తొలగించాలని కోరినప్పటికీ ఉపాధ్యాయులు స్పందించలేదని పిల్లలపై దాడి జరిగి ఉంటే పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

గిరిజన తండాలకు 'పల్లెవెలుగు'

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో ఎర్రబస్సు ఎరుగని గిరిజన తండాల్లో పల్లె వెలుగు ప్రత్యక్షమైంది.దీంతో తండాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తమ తండాలను కలుపుతూ వరంగల్-మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం స్థానిక గిరిజనులు గత మార్చి నెలలో ఆందోళన చేపట్టారు. ఇదే అంశాన్ని స్థానిక పత్రికలు 'గిరిజన తండాలకు ఎర్రబస్సు ఏదీ? ' అనే కథనాన్ని ప్రచురించాయి.దీనికి స్పందించిన ఆర్టీసి ఉన్నతాధికారులు స్పందించడంతో ఎట్టకేలకు కదిలిన ఆర్టీసీ యాజమాన్యం బుధవారం నుంచి పర్వతగిరి మండలంలోని ఇస్లావత్‌తండా మీదుగా బస్సు సర్వీసు కల్పించారు. తమ బాధలను అర్థం చేసుకోని పలు పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చిన మీడియా ప్రతినిధులకు, బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ అధికారులకు గిరిజనులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 22వ డివిజన్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను నగర మేయర్ గుండు సుధారాణి గురువారం ఆకస్మికంగా తనిఖీచేసి ఫిల్టర్ బెడ్‌లోని వాటర్ మానిటరింగ్‌సెల్, హెయిర్ బ్లోయర్, ఫిల్టర్ మీడియా, సంప్, పంప్‌హౌస్‌లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించు టకు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్‌కు వచ్చే రా వాటర్‌ను, ఫిల్టర్ బెడ్‌లో నీటిని శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్ చేసిన తదుపరి సరఫరా చేసే నీటి నాణ్యతను మేయర్ పరిశీలించారు.కొన్ని ప్రాంతాల్లో రంగుమారిన తాగునీరు సరఫరా అవుతుందని ఫిర్యాదులు వచ్చాయని, ఇందుకు గల కారణాలను తెలుసుకొని వెంటనే పరిష్కరించి శుద్ధి నీరు అందించాలని మేయర్ అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేట ర్లు బస్వరాజు కుమారస్వామి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు బి ఎల్ శ్రీనివాస్, శ్రీనివాసరావు, రాజయ్య, డిఈ రవి కిరణ్, ఏఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలు తనిఖీలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని గురువారం తహశీల్దార్ బన్సీలాల్ ఆకస్మికంగా తనిఖీలు చేసి పదవతరగతి పరీక్షలను నిర్వహించేందుకు అధికారులకు పాలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ వారి సహకారంతో పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పరీక్ష కేంద్రాల్లో ఎవరు కూడా మొబైల్ ఫోన్లను తీసుకొనిరాకుండా చూడాలన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రశ్నపత్రాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిషకేంద్రంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండల తీవ్రత వల్ల విద్యార్థులు ఎవరు కూడా ఇబ్బందులకు గురికాకుండా పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తహసీల్దారు మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఓఎంఆర్ సీటు, ప్రశ్న పత్రాల ను పరిశీలించారు. పరీ క్ష సమయాన్ని సక్రమంగా సద్విని చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

చిట్టిమల్ల సునీతకు డాక్టరేట్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకురాలు చిట్టిమల్ల సునీతకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ చిట్టిమల్ల సునీత సింథసిస్ అఫ్ హెట్రో సైక్లిక్ కంపౌండ్స్ ఫ్రం బెంజిమిడాజోల్ మోయిటి అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య జి బ్రహ్మేశ్వరి పర్యవేక్షణలో పూర్తీ చేశారు. యదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు కు చెందినా డాక్టర్ చిట్టిమల్ల సునీతను బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.


చేనేత కార్మికుల కూలీల పెంపుపై హర్షం



నవతెలంగాణ-శాయంపేట

చేనేత సహకార సంఘాలలో తయారవుతున్న లివర్ వస్త్రాలపై చేనేత జౌళీశాఖ మంత్రి కేటీఆర్ కూలీరేటు పెంచడంతో సొసైటీ పాలకవర్గ సభ్యులు, కార్మికులు హర్షంవ్యక్తం చేశారు. శాయంపేట చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులు లివర్ వస్త్రాలు టవల్స్, బెడ్ షీట్స్ తయారు చేస్తు కుటుంబాలను పోషించుకుంటున్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా లివర్ వస్త్రాలు బెడ్‌షీట్ గతంలో 54.45 రూపాయల కూలిఉండగా, ప్రస్తుతం రూ. 70.79లకు కూలీరేటుపెంచారు. టవల్స్ రూ.25.50 ఉండగా రూ.33.15లకు కూలీ రేటు పెంచినట్లు చేనేత జౌళిశాఖ వీసి, మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ఏప్రిల్ 1 నుండి పెంచిన కూలీ రేటు అమలవుతున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. లివర్ వస్త్రాల కూలి రేటు పెంచడంపై చేనేత సొసైటీ చైర్మన్ మామిడిశంకర్ లింగం, డైరెక్టర్లు దాసరి సమ్మయ్య, దిడ్డీ ప్రభాకర్ లు ఉత్తరువు కాపీని చూపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్, పవర్ రూమ్స్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, టెస్కో చైర్మన్ చింత ప్రభాకర్, కొత్తవాడ సొసైటీ చైర్మన్ చిప్ప వెంకటేశ్వర్లులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూ లిరేటుపెంపుపై కార్మికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.


మహిళలకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-దుగ్గొండి

ఆడిట్ చేయడానికి విచ్చేసిన అధికారులు రాజకీయాలకు అతీతంగా, నిస్వార్థంగా ఆడిట్‌జరిపి ఐకెపిసంఘాల మహిళలకు న్యాయం చేయాలని ఆడిట్ కమిటీ అధ్యక్షురాలు కనుకుల ధర్మావతి ఆడిట్ అధికారులను కోరారు. మండలంలోని మందపల్లి గ్రామ మహిళాసంఘంలో కొందరు బాధ్యతారహిత్యంగా వ్యవహరించినందు వల్ల స్త్రీ నిధులు దుర్వినియోగం జరిగాయని స్పూర్తి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు పెండ్యాల రమ ఆరోపించారు. గురువారం ఎట్టకేలకు ఆడిట్ ప్రారంభం కావడంతో నిధుల దుర్వినియోగాన్ని తేట తెల్లం చేయాలని గ్రామైక్య సంఘం నిజనిర్ధారణ కమిటీ, ఆడిట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతిమండల సమైక్య అధ్యక్షురాలు లలిత, సీసీ ఏలియా, శ్రీనిధి కోఆర్డినేటర్ క్రాంతి, ఆడిట్ కమిటీ సభ్యులు మేదరి పద్మ, ఆడిటర్లు శివ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను పదవి నుండి భర్తరఫ్ చేయాలి



సెల్ ఫోన్‌లో 'బండి' బండారం అంతా..

'నమో' మోర్చతో కేసీఆర్ ప్రభుత్వంపై కుట్రలు

ఉపాధి హామీకి వ్యవసాయాన్ని అనుసంధానికై 'ఉత్తర యుద్ధం'

రాష్ట్ర పర్యటన కొచ్చే ప్రధాని మోడీ స్పందించాలి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సెల్‌ఫోన్‌లోనే బండారం అంతా దాగి ఉందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి, నైతికత ఉంటే 10 తరగతి పరీక్ష పత్రాల లీకేజీ కేసులో ఏ1 నిందుతుడిగా అరెస్టు అయిన ఎంపీ బండి సంజయ్‌ని భర్తరఫ్ చేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవీ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ మతతత్వ ఘర్షణలు ప్రయోగించినా ఇక్కడ ఎవరు పట్టించుకోలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజల్లో బదనాం చేసి అడ్డదారిలో అధికారంలోకి రావడానికి పన్నాగం పన్నుతుందన్నారు. సీఎం కేసీఆర్‌ను అంతం చేయాలని ఢిల్లీ డైరెక్షన్ ఇస్తే రాష్ట్ర బీజేపీ యాక్షన్ చేస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని నోటిఫికేషన్‌లు ఇచ్చి 1.50లక్షల ఉద్యోగాలను నియమాకం చేసిందని తెలిపారు. ఎప్పుడు లేని విధంగా ఇటీవలనే ప్రశ్న పత్రాల లీకేజీలు అవుతున్నాయో తెలంగాణ సమాజం గుర్తిస్తుంద న్నారు. లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్‌తో బీజేపీ తన స్వార్థపూరి తానికి బలిచేసేందుకు పూనుకుందని ధ్వజమెత్తారు. బీజేపీ తన అనుబంధ 'నమో' మోర్చతో రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తుందని ఎద్దేవజేశారు. ఇందుకు నిదర్శనమే కమలాపురంలో పేపర్‌లీక్ బండారమన్నారు. లీకేజీకి కర్త, కర్మ, క్రియ అంతా బండి సంజయ్ అనే తేలిపోయిందన్నారు. ప్రశాంత్ అనే నిందుతుడితోముందుగా మాట్లాడిందంతాఉందన్నా రు. సెల్‌ఫోన్‌లో బండారం బయటపడుతుందని పోయిందంటూ బుకాయిస్తున్నాడన్నారు. బండి నీ చరిత్ర అంతా సెల్ ఫోన్‌లో ఉందని, కొంత ఆలస్యమైనా పోలీసులుచట్టప్రకారం విచారణ చేసి కొద్ది రోజుల్లోనే తేల్చనున్నారని తెలిపారు.

బాధ్యతయుతమైన ఎంపీ పదవీలో ఉండి బండి సంజయ్ దురుద్దేశ్యం పూర్వకంగా నమో మోర్చకు చెందిన ప్రశాంత్ నుంచి సమాజానికి నష్ట వాటిల్లే కీలకమైన సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ఉసిగొల్పాడన్నారు. పదవి ప్రమాణాన్ని బండి తుంగలో తొక్కి అనైతికతకు దిగజారాడని విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ తోడు దొంగ లేనని..ఇప్పటి వరకు బండి వ్యవహారంపై మాట్లాడకపోవడమే ఇందుకు నిదర్శనమని దుయ్యపట్టారు. ప్రధాని మోడీ ఎన్నికల కమిషనర్‌ను మోసగించాడని తనపై వచ్చే డిగ్రీ సర్టిఫికెట్‌ల నకిలీ వ్యవహారంపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పర్యటనకు వస్తున్న మోడీ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయాన్ని అనుసంధానం చేస్తారో లేదో తేల్చి చెప్పాలన్నారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గిండం, కూలీలకు పనిదినాలను మెరుగపర్చాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపిస్తే ఇప్పటి దాకా స్పందించకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర పర్యటకు వస్తున్న మోడీ సమాదానం చెప్పాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గం నుంచి ఉత్తర యుద్ధం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

2లక్షల జాబ్ కార్డుదారులచే ఈ ఉత్తర యద్ధం చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సంసిద్ధం కావాలని కోరారు.

ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాయిడి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు మునిగాల వెంకట్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటికిషన్, దార్ల రమాదేవి, వేములపెల్లి ప్రకాశ్‌రావు, వెంకట్రామం నర్సయ్య, గుంటుక సోమయ్య, బత్తిని శ్రీనివాస్, మండల శ్రీనివాస్, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, గోనె యువరాజు తదితరు లు పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-సంగెం

ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయసేవాధికార సంస్థ-వరంగల్ చైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి గురువారం మండలంలోని లోహిత గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానన్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలందరూ మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించామని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండడానికి సరిపడా నిద్ర, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం, సరిపడ నీరుతాగడం, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. వైద్య నిపుణుల సలహాలననుసరించి ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామాలు చేస్తూ, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్వినీతానాజి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, గ్రామంలోని, చుట్టుపక్కల ప్రజలందరూ అంటే పిల్లలు, వృద్ధులు, మహిళలు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుకుని, ఉచితంగాఔషధాలు తీసుకుని, ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని కోరారు. న్యాయ అధికార సంస్థ కార్యదర్శి జే.ఉపేందర్‌రావు మాట్లాడుతూ 'జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాఅధికార సంస్థల కార్యాచరణ లలో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దే శంతో ప్రభుత్వ వైద్యాధికారుల సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు సేవలందిస్తారని తెలిపారు. ఈవైద్య శిబిరంలో వైద్య సలహాలు, సూచనలతో పాటు న్యాయపరమైన సలహాలు కూడా పొందవచ్చును అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత ఔషధాలు పంపిణీ చేసినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జే.ఉపేందర్ రావు తెలియజేశారు. ఈ శిబిరంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, అదనపు వైద్యశాఖ అధికారి గోపాలరావు, న్యాయ సేవాధికారసంస్థ సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, లోహిత గ్రామ నాయకులు జగన్‌మోహన్‌రావు, హెచ్ఎం అంజివర్ధన్‌రెడ్డి, ఎంజీఎం, సీకేఎం.హాస్పిటల్ వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ ఆర్.సురేష్, న్యాయవాదులు ఆర్.రజిని, జన్ను ఆనంద్, శశిరేఖ, అచ్యుత్, రామచంద్రపురం, షాపురం, పెద్ద తండా గ్రామాలసర్పంచులు దిలీప్‌రావు, సట్ల రాజు, గుగులోతు రవి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, లోహిత చుట్టుపక్కల గ్రామా ల ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలే బీఆర్ఎస్ బలం : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-సంగెం

పార్టీ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం, కష్టపడే కార్యకర్తలు పార్టీకి దొరకడం అదష్టమని వారి బలంతోనే మూడోసారి ముచ్చటగా అధికారం తీసుకు రావడానికి ప్రతిఒక్క కార్యకర్త కంకణం కట్టుకోవాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. మండలాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఊకల్ క్రాస్‌లో ఉన్న ఎస్ఎస్‌గార్డెన్స్‌లో పండుగ వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. పార్టీని మూడోసారి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్రం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కూడా వివరించాలన్నారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడిని దోచుకుంటున్నదని మండిపడ్డారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని పథకాలు మన వద్ద అమలవుతున్నాయని గుర్తు చేశారు.

రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టాలి : కడియం

కడియం శ్రీహరి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టి పేదలను మోసంచేస్తున్నదని మండిపడ్డారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని సూచించారు. కొండను ఢీకొట్టిన ఘనత మీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిదేనన్నారు. ఇలాంటి శక్తి వంతమైన చల్లాను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చేసారి ప్రమోషన్ ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,మాజీ ఎంపిపి కక్కెర్ల సదానందం, చైర్మన్ వేల్పుల కుమారస్వామి, వైస్ యంపిపి బుక్క మల్లయ్య,గుగులోత్ వీరమ్మఅనిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

గురువారం మండలంలోని పల్లారుగూడ, పోచమ్మతాండాకి చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన 60 మంది నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గీసుగొండ మండలం ఊకల్ గ్రామ సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో జరిగిన పార్టీ సమ్మేళనంలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి,ఎంపీపీ కందగట్ల కళావతినరహరి, కక్కెర్ల సదానందంగౌడ్, జిల్లాసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, సర్పంచులు కక్కెర్ల కుమారస్వామిగౌడ్, కోడూరి రజిత రమేష్, రజిని రాము, మండల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధే మన బలం : దాస్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ


ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పట్టణాలు, గ్రామాల సమగ్రాభివృద్ధే మన బలం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. 51,52, 59వ డివిజన్ల జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో భాగంగాగురువారం కళ్యాణి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంవినయ్ భాస్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేడు పశ్చిమ నియోజకవర్గంలోని 51,52,59 వ డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పార్టీ శ్రేణులతో ఉండే విధంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ రానున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు చేసిన అభివృద్ధే మనకు బలమన్నారు.ఆత్మీయ సమ్మేళనాల వలన బీఆర్ఎస్ బలోపేతం కార్యకర్తలలో ఐక్యత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు పాల్గొని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కందగట్ల రవి గురువారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి సమస్య, రక్తపోటు, షుగర్ వ్యాధి, ఊపిరితిత్తుల సమస్య వంటి రోగాలకు ఉచిత పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

సామాజిక సమస్యల పై ఐద్వా సర్వే : ఐద్వా



నవతెలంగాణ-వరంగల్

మహిళా సమస్యలు సామాజిక సమస్యలపై గడప గడపకు తిరిగి సర్వే నిర్వహించామని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు.గురువారం శివానగర్ ఏసీరెడ్డి ప్రాంతంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం సభ్యత్వం చేసిన అంతరం ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు రాధక్క అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఐద్వా ఏప్రాంతానికి వెళ్లిన మహిళలు ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు, వంటగ్యాస్ ధరలు పెంచారని ధరల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టేటప్పుడు నిత్యావసర ధరలు పెంచమని చేసిన వాగ్దానం అటకెక్కించారని విమర్శించారు. ధరలు పెరగడం వల్ల సామాన్యు లు మధ్యతరగతి వర్గాలపై తీవ్రమైన భారం పడుతుందని మండిపడ్డారు. వంట గ్యాస్ ధర బీజేపీ అధికారంలోకి వచ్చేటప్పుడు రూ.450లు ఉంటే ఇప్పుడు రూ. 1220 లకు పెంచడం బీజేపీ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. మహిళలు రక్తహీనతకు గురవుతున్నారని నేడు 56 శాతం మంది అనేక రోగాల బారిన పడుతున్నారన్నారని, అలా గే డ్వాక్రా మహిళలు తమ కడుపులుకట్టుకొని కూడ బెట్టిన సొమ్ము అంతా బ్యాంకులలో ఆదానీ అంబానీల దారపోస్తున్నారన్నారు.

నవతెలంగాణ పుస్తక ప్రదర్శన ప్రారంభం

పుస్తకాలు నిజమైన దేవుళ్ళు : రీజియన్ లైబ్రేరియన్ అలివేలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పుస్తకాలు నిజమైన దేవుళ్ళు అని రీజియన్ లైబ్రెరియన్ అలివేలు అన్నారు.హన్మకొండ బాప్టిస్ట్ కాంప్లెక్స్ ఎదుట గురువారం నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ప్రారంభించుటకు ముఖ్య అతిథిగా రీజియన్ లైబ్రేరియన్ అలివేలు పాల్గొని ప్రారంభించారు. అంతరం అమే మాట్లాడుతూ పుస్తకాలను ఇష్టం తో చదివితే అవి అడుగడుగున ఆశీర్వాదాలు ఇస్తాయని అన్నారు.పుస్తక పఠనం వల్ల మానసికంగా అభివద్ధి చెందడం తో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు.విజయ సారథ్యంలో పుస్తకాలు దిక్సూచిగా పని చేస్తాయని అన్నారు.ప్రపంచం లోని ప్రముకులందరు పుస్తక పఠనం తోనే రాణించారని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాలు చదవాలని అన్నారు. అంతరం నవ తెలంగాణ బుక్ హౌజ్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని ఈ పుస్తక ప్రదర్శన ఈ నెల 15 వరకు ఉంటదని అన్నారు.10 నుండి 30 శాతం వరకు తగ్గింపు ఉంటదని అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ పుస్తక ప్రదర్శన ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈ ర్ల కుమార్, ఏ ఐ టియుసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ దర్ముల రామ్మూర్తి, జన్ను సాంబయ్య, శ్రీనివాస్, మంద శంకరయ్య సతీష్,నారాయణ ,బొచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పాస్టర్ రవికుమార్ మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-వరంగల్

మన్నా చర్చి పాస్టర్ రవికుమార్ గురువారం గుండెపోటుతో మతి చెందారు. విషయం తెలిసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబుతో కలిసి లేబర్ కాలనిలోని మన్నా చర్చికి చేరు కొని రవికుమార్ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ రవికుమార్ మరణం తనను ఎంతో కలిచివేసిందన్నారు. కుటుంబ పెద్దలా తనకెప్పుడు సలహాలు, సూచనలు చేసేవారని, ఆయన మన మధ్య లేరనే విషయాన్ని తాను నమ్మలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

బండి సంజయ్‌పై అనర్హత వేటు వేయాలి

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ-సంగెం

తెలంగాణలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్ పై అనర్హత వేటు వేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం సంగెం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రశ్నాపత్రాల ఈ కేజీలో ప్రధాన సూత్రధారిగా ఉన్న బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ని వెంటనే భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీసి అల్లకల్లోలం సష్టించి మిగతా రాష్ట్రాలలో మాదిరి గా బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసినట్లు ఇక్కడ కూడా దొంగ దారిన తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చాలనే పథకంలో భాగంగా ప్రశ్నాపత్రాల లీకేజీతో విద్యార్థులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ప్రతి లీకేజి వ్యవహారంలో బిజెపి కార్యకర్తలు,నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు సహా అందరి హస్తం ఉందని అన్నారు.

ఇంటికన్నెలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలలోని ఇంటికన్నె గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం తన సొంత ఖర్చులతో గ్రామ కార్యదర్శి సుమన్ చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతిజీవికి నీరే ప్రాణాధారమని వేసవి కాలం దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే ఇంటికన్నె గ్రామ ప్రజలు కార్యదర్శి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిత వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గంధసరి వెంకటేశ్వర్లు, వాటర్ మెన్ మల్లేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం


నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

4

జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 07.04.2023





పెరుక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట పెరుక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మంచాల వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా దాచిపల్లి మల్లేశం, లెంకల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సందెల బాల సిద్ధులు, కోశాధికారిగా మల్యాల అనిల్ కుమార్, ప్రధాన సలహాదారులుగా మల్యాల హరినాథ్, సందెల వెంకటేష్, దాచేపల్లి రాజయ్య, సుబ్బురు శ్రీనివాస్, దాచేపల్లి పెద్దఅశోక్, కార్యవర్గ సభ్యులుగా సందెల వెంకటేష్, సందెల నాగేష్, కానుగంటి మల్లేశ్వర్, మల్యాల హరినాధం, లక్కార్స్ వెంకటేశం ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దాచేపల్లి నరసింహారావు, లంకల కరుణాకర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



పోరాటయోధుడు తిరుపతయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ అక్కనపల్లి తిరుపతయ్య(98)తన స్వగ్రామమైన మండలంలోని తాటికొండ గ్రామంలో అనారోగ్యంతో మరణించారు. స్వగ్రామమైన తాటికొండలో ఆయన మృతదేహానికి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రజెండా కప్పి, జోహార్ కామ్రేడ్ తిరుపతయ్య అంటూ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన సంతాప సభకు తాటికొండ గ్రామ శాఖ కార్యదర్శి సిద్దుల సుదర్శన్ అధ్యక్షత వహించగా కనుకారెడ్డి మాట్లాడుతూ కులవివక్ష, దోపిడికి వ్యతిరేకంగా సమాజంలోని అసమానతలు తొలగాలని, దేశ సంపద ప్రజలందరికీ చెందాలనే మహత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో కామ్రేడ్ తిరుపతయ్య, ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకు ఈప్రాంతంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. నాటి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలు బలిదానం చేసి సాధించిన భారత స్వాతంత్రం, ప్రస్తుత పాలకవర్గ బిజెపి దేశంలో మతం ముసుగులో విద్వేషాలను రెచ్చగొడుతూ నిరుద్యోగం ఓవైపు, పేదరికంతో భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ మత రాజ్యాంగ మార్చే కుట్ర చేస్తుందన్నారు. ప్రజలు బీజేపి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య, ఉడుత రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎదునూరి వెంకట్రాజం, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, కోడెపాక యాకయ్య, నాయకులు గట్ల మల్లారెడ్డి, సాదం రమేష్, ఇప్పగూడెం ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, ఉప్పలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మదార్, అక్కనపల్లి యాదగిరి, వెంకట మల్లయ్య, చీర రజిత, ఉమ్మగోని రాజు, గాజుల రమేష్, పూల శ్రీను, తూర్పాటి కనకయ్య, మధు, ప్రతాపగిరి కుమార్, సూరయ్య, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మరణం సీపీఐకి తీరనిలోటు



నవతెలంగాణ-గార్ల

సీపీఐ పార్టీ నాయకులుగా కట్టెబోయిన వెంకటేశ్వర్లు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో సీనియర్ నాయకులు కట్టెబోయిన వెంకటేశ్వర్లు 18వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు స్థూపం వద్ద పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ మద్దివంచ గ్రామంలో పేద ప్రజలకు అండగా ఉండి ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించి వారికి తోడుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, గ్రామంలో ఎందరో పేద వారికి ఇండ్లు ఇప్పించిన ఘనత సీపీఐ పార్టీ దేనని అన్నారు.వెంకటేశ్వర్లు మద్దివంచ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి సభలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు బి.శ్రీనివాస్, రమేష్, జనార్ధన్, పిచ్చయ్య,పురుశోత్తం, సక్రు, రాము,పుల్లయ్య,హుస్సేన్, వెంకటేష్,శ్రీను,వెంకన్న,బి.వెంకటేష్,మోహన్, ప్రవీణ్, భాస్కరచారి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంబరాలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

1948-75వసంతాల ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2023 సంబురాలు కేసముద్రం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో మిలెట్స్‌తో తయారు చేసిన ఆహారంను పిల్లలందరికి అందించడం, మిల్లెట్స్‌తో యూఎన్‌వో, డబ్ల్యూ ఎచ్‌వో అందరికీ ఆరోగ్యం అనుపదాలను తయారు చేశారు. 75 వసంతాల ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పిల్లల ఆరోగ్యానికి నిరంతరం కృషి చేస్తున్న పాఠశాల వంట వారిని, అలాగే పిల్లల ఆరోగ్యానికి తోడ్పడుతున్న ఆశ కార్యకర్తని, గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు స్వరూప, అనిత, రాజశేఖర్, సోనీ, పాపయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు క్రొడిపాక రమేష్, సహ ఉపాధ్యాయులు పెరుమాండ్ల ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

13న జాబ్ మేళా : జిల్లా ఉపాధి అధికారి ఉమాదేవి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో రూం ఎస్29లో ఈ నెల 13న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఉమారాని గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. హైదరాబాద్‌కు చెందిన అపోలోఫార్మాసీలో ఫార్మసిస్టు (50), ట్రైనీ ఫార్మసిస్టు (50)పురుషులు,ఫార్మసీ అసిస్టెంటట్ (50) పురుషులు, రిటేల్ ట్రైనీ అసోసియేట్ అప్రెంటి (50) పురుషులు, ప్రోడక్టు అడ్వైజర్(25) ఖాళీలున్నాయని పేర్కొన్నారు. సంబంధిత ధృవీకరణ పత్రాలతో 13న హాజరు కావాలని, మిగతా వివరాల కోసం 7995430401 ఫోన్ నంబరులో తమ కార్యాలయంలోని సహయకురాలు జె.గీతను సంప్రదించాలని ఆమె సూచించారు.

నియోజకవర్గ మీడియా కో-ఆర్డినేటర్‌గా రాజ్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా రడపాక రాజ్ కుమార్ ఎన్నికైనట్లు నియామక పత్రం అందుకున్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నాగేంద్ర స్వామి వార్శికోత్సవం వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని శ్రీ పంచముఖ నాగేంద్రస్వామి ఆలయంలో గురువారం 17వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ పూజారి ఓలేటి గీతాచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు ఓలేటి యాదగిరి చార్యులుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని స్వామికి గోక్షీరాభిషేకం, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు.అనంతరం లోకకళ్యాణార్థం శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని వివిధ రకములైన పుష్ప మాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు గోపారపు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కల్లూరి నాగేంద్ర చారి, కోశాధికారి ధారనాగ శివప్రసాద్, చకిలేల నాగరాజు, వనమాల నాగేశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



యాసంగి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బంధీ చర్యలు

రైతులకు ఇబ్బంది లేకుండా కేంద్రాల నిర్వహణ - ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు - మిల్లర్లు, కాంట్రాక్టర్లు, అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందని, ప్రత్యేకంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ సి హెచ్.శివలింగయ్య చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్యాడీ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో జరిగినసమీక్షా సమావేశంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2022-23 యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సిద్దంగాఉండాలన్నారు.జిల్లాలోఐకెపి ద్వారా 111, ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మొత్తం 200 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే నిర్ణయించిందని, 32 లక్షల గన్నీస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా కేంద్రాల్లో కావల్సిన సౌకర్యాలు వెయింగ్ మిషన్స్, టార్పాలిన్స్, గన్నీస్, మాయిశ్చర్స్ మీటర్లు, ప్యాడీ క్లీనర్స్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు ఈ సంవత్సరం యాసంగిలో 2 లక్షల, 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చునని, జిల్లాలో 18 బాయిల్డ్, 33 రా రైస్ మిల్లర్లు అన్‌లోడింగ్‌కు సిద్దంగా ఉండాలని, మాయిశ్చర్ వచ్చాకే టోకెన్‌లు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందే లారీలను కేటాయించాలని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో లారీల కోసం ఎలాంటి డబ్బులు వసూలు చేయొద్దని, ధాన్యం కొనుగోలు అనంతరం రైతులకు తగిన రసీదులు ఇవ్వాలని చెప్పారు. ధాన్యాన్ని వెంట వెంటనే గోదాంలక తరలించాన్నారు. సిజలు, మండల ప్రత్యేక అధికారులు, క్లస్టర్స్, ప్రతి కేంద్రాన్ని ప్రతి రోజు సందర్శించి టోకెన్ ఇచ్చే ముందు క్రాఫ్ డాటా సర్వే నంబర్లను సరి చూసుకోవాలన్నారు. గత ఏడాది కొన్ని చోట్ల కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని, ఈ సారి అలాంటి సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు, రవాణా చేసేందుకు, కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై ఎలాంటి ఫిర్యాదులైనా కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసే ఫోన్ నం. 6303928718లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఒలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్‌డిఎ పిడి. రాంరెడ్డి,డిసిఒ కిరన్‌కుమార్,డిసిఎస్ రోజారాణి, డిఎం సివిల్ సై సంధారాణి, మార్కెటింగ్ డిఎం నాగేశ్వర శర్మ, డిఎఒ వినోద్‌కుమార్, రవాణా అధికారి శ్రీనివాస్ రావు, ఎఫ్‌సిఐ అధికారి ప్రకార్ వర్మ, డివిజనల్ మేనేజర్ శిశ కుమార్, అధికారులు, తహశీల్దార్‌లు, డిపిఎంలు, ప్రత్యేక అధికారులు, క్లస్టర్ సిబ్బంది, రైస్ మిల్లర్లు పెద్ది వెంకట నారాయణ గౌడ్, బెల్దె వెంకన్న, జయహరి, ప్యాడీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



జమిలీ పోరాటాలే బీటీఆర్‌కి అర్పించే నిజమైన నివాళి : సీఐటీయూ







నవతెలంగాణ-మహబూబాబాద్

ఐక్య కార్మికోద్యమాలతో పాటు సామాజిక సమస్యలపై ఏకకాలంలో నిర్వహించే జమిలి పోరాటాలే కార్మికోద్యమ అగ్రనేత బిటి రణదివేకి అర్పించే నిజమైన నివాళియని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జీకే కోల్డ్ స్టోరేజ్ ఆవరణలో బిటి రణదీవే 33వవర్ధంతిసభ సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగింది. మొదటగా బిటిఆర్ చిత్రపటం వద్ద విప్లవ జోహార్లు అర్పించారు.అనంతరం సభలో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ 1984వ సంవత్సరంలో బొంబాయిలో జన్మించిన బీటీ రణదీవే 1990 ఏప్రిల్ 6న తుది శ్వాస విడిచారని, తన 86 సంవత్సరాల జీవితంలో స్వాతంత్ర పోరాటంతో పాటు అనేక కార్మిక, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహా నాయకుడని కొనియాడారు. బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో అనేక కార్మిక సంఘాలను స్థాపించి కార్మిక పోరాటాలు నిర్వహించిన యోధుడని తెలిపారు. 1970లో ఏర్పడిన సిఐటియుకు మొదటి అధ్యక్షుడిగా బిటి రణదీవే పని చేశారని తెలిపారు. అనునిత్యం కార్మికవర్గ ఐక్యతకు పరితపించేవారని, శ్రామిక మహిళల సమస్యలను గుర్తించి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయటంలో ప్రధాన పాత్ర పోషించారని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేడు కార్మికుల్ని కట్టు బానిసలుగా మారుస్తూ, కార్మిక హక్కులను కాలురాస్తూ, కులం, మతం పేరుతో కార్మికులను విభజిస్తున్న తరుణంలో బిటిఆర్ చూపిన బాటలో నేడు ఐక్య కార్మిక పోరాటాలు నిర్వహించడంతో పాటు సామాజిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత కార్మికవర్గానికి ఉందన్నారు. ఇందులో భాగంగానే బిటిఆర్ వర్ధంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయం కోసం సిఐటియు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిటిఆర్ ఆశయాల సాధనకై సమరశీల పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ సభలో సీఐటీయూ నాయకులు జనార్ధన్, గుట్టయ్య, వెంకన్న, శ్రీను, మహేష్, లక్ష్మణ్, లాలు కాంతి తదితరులు పాల్గొన్నారు

కార్మిక వర్గానికి దిక్సూచి బీటీఆర్ : చిట్యాల సోమన్న

పాలకుర్తి : కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు బిటిఆర్ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచాడని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు.కార్మికోద్యమనేత బీటీ రణదివే 33వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల బిటిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమంలో బిటి రణదివే కీలకపాత్ర పోషించారని, భారతదేశ కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడని కొనియాడారు. భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తుందని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గ విముక్తి కోసం కార్మికులు సంఘటితంగా పోరాడి తమ హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ, బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరణలు చేస్తుందని విమర్శించారు. దీని ఫలితంగా కార్మికులు మరింత బానిసత్వంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎనిమిది గంటల పని 12 గంటలకు పెంచుతూ కార్మికుల పై మరింత అదనపు పని భారం మోపుతున్నారని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని విమర్శించారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలతో పాటు సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా కార్మిక వర్గ సామాజిక సమస్యలపై బిటి ఆర్ స్ఫూర్తితో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబటి సోమయ్య, షేర్ సమ్మయ్య, చిక్కుడు పరమేష్, ఎండి గుంశ, నాగన్న, బి రమేష్, ఎల్లయ్య, కుమార్, మైబు, ఏ వెంకన్న, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఆదర్శమే కామ్రేడ్ బీటీఆర్ : సైదులు

నెల్లికుదురు : భారత కార్మికులకు ఉద్యమానికి ఊపిరి పోసిన కామ్రేడ్ బిటి రానదేవ్ ఆదర్శంగా నిలిచాడని సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు గురువారం అన్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమానికి అనేక కృషి చేసిన గొప్ప కార్మికు ఉద్యమం మేధావి అయినా కామ్రేడ్ బిటిఆర్ దోపిడీ అణచివేతకు వ్యతిరేకంగా కార్మికుల పని దినాల తగ్గింపు కోసం కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి ఎనలేని కషిచేసిన మహా కార్మిక యోధులు కామ్రేడ్ బిటి రణదీవే అని తెలిపారు. ఆయన ఆశయాలను సాధించడానికి కార్మికులు కార్మిక వర్గ పోరాటాలలో ముందు ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, వెంకన్న, ఐలయ్య, పరమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణ

ప్రత్యేక అధికారులతో పర్యవేక్షణ, తనిఖీలు : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక అధికారులతో పర్యవేక్షణ చేయిస్తూ తనిఖీలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన గురువారం జనగామ, నిడిగొండ, నెల్లుట్ల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల సరళిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, మాస్ కాపియింగ్ జరుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంటాయని, పోలీస్ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నామరి, పరీక్షల విధుల్లో పాల్గొనే సిబ్బందిని అప్రమత్తత చేస్తున్నామని, ఇతరులను ఎవరిని పరీక్ష కేంద్రంలోని అనుమతించేది లేదన్నారు. ప్రతి రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని, జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా పరీక్షల నిర్వహణ కోసం నియమించామని, జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్షల తీరును పరిశీలించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రాము తదితరులున్నారు.

99.88 శాతం హాజరు : డీఈవో

గురువారం జరిగిన పరీక్షకు జిల్లావ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాల్లో 99.88 శాతం మంది విద్యార్థులకు హాజరైనట్లు డిఇఒ రాము ఒక ప్రకటనలో తెలిపారు. 6,731 మంది విద్యార్థుల్లో 8 మంది గైర్హాజరైనట్లు, 6,723 మంది పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీలు

లింగాలఘనపురం : పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీగా ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ,తనిఖీలు,ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, రఘునాథపల్లి మండలం నిడిగొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాల గణపురం మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలు పరిశీలించారు. స్టేట్ అబ్జర్వర్ విజయలక్ష్మి భాయ్ టీఎస్ ఎంఎస్, జడ్‌పిహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల, నర్మెట్ట, జడ్పీహెచ్ఎస్ తరిగొప్పుల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని ఆమె పరిశీలించారు, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సంబంధిత సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూడవరోజు ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. 156 మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయం ముందే వచ్చి ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు చూడాలని అధికారులను కోరారు.

ప్రజల గుండెల నుండి బహిష్కరించలేరు



నవతెలంగాణ-కొత్తగూడ

కాంగ్రెస్ ఎంపీ, రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి బహిష్కరించవచ్చు కానీ ప్రజల గుండెల నుండి బహిష్కరించలేరని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటును నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని అన్నారు. రుణమాఫీ చేస్తామన్న కెసిఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. సామాన్య ప్రజలకు రాయితీలు ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు బ్యాంకులను దోచిపెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేపర్ల లీకేజీల పేరుతో విద్యార్థుల జీవితాలతో నాటకాలాడుతూ వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కుటుంబమంతా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజన జెగ్గారావు, గంగారం జడ్పీటీసీ ఈసం రమ, గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమళ్ల మధుసుదన్ రెడ్డి,విరనేని వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రీ-అడ్మిషన్ సౌకర్యం

నవతెలంగాణ-గార్ల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 1990-2000 నుండి 2010-11 విద్య సంవత్సరంలో యూజీ,పిజి, పిజి డిప్లొమా మరియు సర్టిఫికెట్ కోర్సు లలో అడ్మిషన్ పొంది బ్యాక్ లాగ్ పేపర్స్ ఉన్నటువంటి విద్యార్థుల కు రి అడ్మిషన్ సౌకర్యం కల్పించి నట్లు డిగ్రీ కళాశాల కో- ఆర్డినేటర్ ఎ.వెంకట నర్సమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రి అడ్మిషన్ పొందే విద్యార్థులు యూనివర్సిటీ హెడ్ క్వార్టర్స్ లో సంబంధించిన రుసుము చెల్లించి అడ్మిషన్ పొందాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా డిగ్రీ రెండు, నాలుగు, ఆరవ సెమి స్టర్స్ కి ఏప్రిల్ 8,9,16 తేదీలలో జరిగే కాంటాక్ట్ తరగతులకు హజరు కావాలని కోరారు.

పీహెచ్‌సీలో చోరీ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు గ్రామంలో పిహెచ్‌సిలో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై బానోత్ వెంకన్న వెల్లడించారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ పిహెచ్‌సిలో బుధవారం రాత్రిసమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పి.హెచ్.సి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఆస్పత్రిలో ఉన్న 32 వేల రూపాయల విలువగల రెండు ఇన్వర్టర్ బ్యాటరీలను దొంగిలించారని తెలిపారు.చోరి జరిగిన ఆస్పత్రిని గురువారం ఎస్సైబానోత్ వెంకన్న పరిశీలించారు. పిహెచ్‌సి వైద్యాధికారి జె.అవినాష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.



గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలి : కలెక్టర్



నవతెలంగాణ-కొత్తగూడ

మారుమూల గిరిజన ప్రాంతాలలో మంజూరైన అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కొత్తగూడ మండలంలో పర్యటించి రైతు వేదికలో కొత్తగూడ,గంగారం రెండు మండలాల అభివృద్ధి పనులను ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన ఏటూరు నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్‌లతో కలిసి సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులతో రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు, కంటి వెలుగు ఆరోగ్య మహిళ వంటి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రధాన సమస్య రహదారులని నిర్ణీత సమయంలో పూర్తి చేయగలిగితే ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. పనులలో జాప్యం ఏర్పడితే సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు అందిస్తున్నామని వేసవికాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంలో 100 మందికి తక్కువ కాకుండా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. విస్తృత ప్రచారం చేపట్టి ప్రతి ఒక్కరికే పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి పిహెచ్‌సిలో వారానికి రెండు రోజులు కేటాయించి ఆయా తేదీలలో కంటి పరీక్షలు చేస్తున్నట్లు ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలన్నారు.ఆరోగ్య మహిళ కార్యక్రమం క్రింద మహిళలైన ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన ఎనిమిది రకాల పరీక్షలు చేయించుకోవాలన్నారు. దూర ప్రాంతాల వారికి ఆర్‌బిఎస్‌కే వాహనాలు కానీ102 వాహనంకానీ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సబ్ సెంటర్ల పురోగతిని సమీక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు వినియోగించుకుని అధిక సంఖ్యలో కూలీలు పాల్గొనేందుకు అధికారులు కూలీలను ప్రోత్సహించాలన్నారు. కూలీలు ఎంతమంది పాల్గొంటే అంతగా నిధులు సీసీ రోడ్లకు మంజూరు అవుతాయన్నారు. ఈ సమీక్షలో ఆర్డిఓ కొమరయ్య,ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి హేమలత, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారి తానేశ్వర్, డిఆర్డిఏ పీడి సన్యాసయ్య, ఉప వైద్యాధికారి అంబరీష మిషన్ భగీరథ అధికారులు, సురేందర్, కృష్ణారెడ్డి, కొత్తగూడ గంగారం తహసిల్దార్‌లు చందా నరేష్, పద్మావతి, ఎంపీడీవోలు భారతి, వెంకటేశ్వర్లు, కొత్తగూడ గంగారం మండలాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై సంతోష్ కుమార్‌ను గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న బీఆర్ఎస్ నాయకులు మల్లేష్, కొమురెల్లి, అంబరీష, గంగరాజు, బాలాజీ, బిజెపి మండల అధ్యక్షులు యాకయ్య, గిరిజన మోర్చా జిల్లా ప్రతినిధి లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి వేణు, శ్రీనివాస్ గౌడ్, మధు, బెడద మధు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పంజాల వాసుదేవ గౌడ్ ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికి రాగ ఆయనను గురువారం మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో వాసుదేవ గౌడ్ కుటుంబానికి బిఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. నిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్, జర్నలిస్ట్ సభ్యులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-దామెర



మండలంలోని ముస్తాలపల్లి, తక్కలపాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో వెంకటేశ్వర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలోని కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని పనులను చేయాలని ఆయన సూచించారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు. నీడవసతి కల్పించుకోవాలని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా ఈరోజు అన్ని గ్రామాలలో 1460 మంది ఉపాధి కూలీలు పనులను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, ఎఫ్ఏలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.







రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

నవతెలంగాణ-పర్వతగిరి



రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ తో విజయం సాధించడం ఖాయ మని టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్,రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి అన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గం నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ తదితరులుచెన్నూరు నియోజకవర్గంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్రలో పాల్గొని వారు మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయురాలిని తొలగించడం సరికాదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజీ కి బాధ్యులుగా చేస్తూ సబియా మదాహత్ అనే ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పీఆర్‌టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రంలో గల పదవతరగతి పరీక్ష సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్‌కావడంలో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని,అది ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారంకిటికీ సమీపంలో కూర్చున్న విద్యార్థి, ఇన్విజిలేటర్ తన పనిలో నిమగ్నమై ఉన్న సమయం,అదును చూసి బయటి వ్యక్తికి సహకరించడం వల్ల జరిగిందన్నారు. బయటి నుండి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి, గోడ దూకి మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది కిటికీ వద్దకు చేసుకొని రహస్యంగా పేపర్ ని ఫోటో తీసి వాట్సప్ ద్వారా ఇతరులకు చేరవేయడం పూర్తిగా భద్రతా వైఫల్యం తప్ప మరొకటి కాదన్నారు. ఒకవేళ ఇన్విజిలేటర్ ఒకింత ఏమరుపాటుగా ఉన్నారని భావించినా, అట్టి పొరపాటుకు ఉద్యోగం నుండి తొలగించడం వంటి పెద్ద శిక్ష విధించడం సరికాదన్నారు.సాధారణంగా ఇన్విజిలేటర్‌లు పరీక్ష ప్రారంభమైన మొదటి అర్ధగంట విద్యార్థుల వివరాలు,సంతకాలు సరిగా ఉన్నాయా అని పరిశీలిస్తూ వారు కూడా ఓఎంఆర్ షీట్‌లపై సంతకాలు చేసే పనిలో నిమగ్నమైఉంటారు. ఇదేసమయాన్ని అదునుగా చూసి సదరు విద్యార్థి పేపర్ లీక్ కు పాల్పడ్డాడని అన్నారు. ఇది అనుకోకుండా జరిగిన చర్యేతప్పా ఇన్విజిలేటర్ ప్రోద్బలంతో గాని, తెలిసికాని జరిగినది కాదని తెలుస్తున్నందున ఉద్యోగం నుండి తొలగించడాన్ని, పి ఆర్ టి యు వరంగల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

లైబ్రరీ కార్నర్ ప్రారంభం

నవతెలంగాణ-ఐనవోలు



రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో లైబ్రరీ కార్నర్ ను గురువారం క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, జీసీడీఓ రాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ లైబ్రరీ కార్నర్ చాలా ఉపయోగపడుతుంద న్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, ఎస్ఎంసి చైర్మన్ రేణుక ,ఉపసర్పంచి సుధాకర్ పంచాయతీ సెక్రెటరీ రఘురాం, అంగన్వాడి టీచర్ శారద, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కారులో బెల్లం పట్టివేత

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ పోలీసులు గురువారం ఉదయం చర్లతండాలో పెట్రోలింగ్ నిర్వహించగా తండా శివారులో ముగ్గురు వ్యక్తులు జెస్ట్ కారునుండి నిషేధిత బెల్లం, పటిక రవాణా చేస్తుండగా నెల్లికుదురు మండలానికి చెందిన గుగులోతు.నరేష్,నగేష్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నెక్కొండ మండలం చర్లతండాకు చెందిన బోడ.రవి ఘటన స్థలం నుండి పారిపోయినట్లు తెలిపారు.నిందితుల నుండి 4 క్వింటాళ్ల బెల్లం, 20కేజీలపటిక, కారు స్వాధీనం చేసుకొని,ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు సిఐ హతిరాం తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డు సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య తెలిపారు.గురువారం మండల కేంద్రంలోరోడ్డు వెడల్పులో భాగంగా ఆర్ అండ్ బి అధికారుల సూచన మేరకుతొలగించినట్లుచెట్ల కొలతలను అటవీ శాఖ అధికారులుసేకరించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ,త్వరలో చెట్లును తొలగించినిర్మాణ పనులు ప్రారంభిస్తారని అన్నారు.అలాగే రోడ్డు వెడల్పులో ఆర్ అండ్ బి అధికారులు తెలిపిన కొలతల ప్రకారంరోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇంటి యజమానులుఇండ్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎంపీ రఫీ, మాజీ జెడ్పీటీసీ రామ్‌రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆర్ అండ్ బి అధికారులు, ఫారెస్ట్ అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

నవతెలంగాణ-రాయపర్తి



విద్యుత్ సమస్య పరిష్కారమే తమ లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్-1 చైర్మన్ సత్యనారాయణఅన్నారు. గురువారం విద్యుత్ సమస్యల పరిష్కారంకై మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్లలో లోపాలకు సంబంధించిన విషయాల గూర్చి విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. విద్యుత్ బిల్లులలో లోపాలు లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. విద్యుత్ వోల్టేజి హెచ్చుతగ్గులు, క్యాటగిరి మార్పిడి అంశాలు గురించి ప్రజలకు వివరించారు. యజమాని పేరు మార్పిడి అంశాలు, లోడు వివాదం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, విద్యుత్ సరఫరాలో అంతరయాలు గూర్చి ప్రజలు తెలుపగా వెంటనే పరిష్కారం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్-1 టెక్నికల్ మెంబర్ తిరుమల్ రావు, ఏఈలు తరుణ్‌దాసు, ఫైనాన్స్ నరేందర్, ఇండిపెండెంట్, వరంగల్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ బిక్షపతి, ఏడిఈల్ ప్రశాంత్, ఏఈఎస్ తరుణ్, అనిల్ కుమార్, నిఖిల్, లైన్ మెన్ వెంకన్న, సిబ్బంది ఎనగందుల ప్రవీణ్, జంపాల మహేశ్, ఆకారపు రాజశేఖర్, మహ్మద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత శేషాద్రికి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గజవెల్లి శేషాద్రికి జాతీయస్థాయి లెజెండ్ అవార్డు లభించడంతో గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శేషాద్రికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, గ్రామ నాయకులు మంద రవి, నరకుడు యాకయ్య, మంద దేవేందర్, మంద రవీందర్, మంద దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులకు ఆరోగ్య మేళాతో మెరుగైన వైద్యం

నవతెలంగాణ-నర్సంపేట

మహిళా జర్నలిస్టులకు 'ఆరోగ్య మేళా'తో మెరుగైన వైద్యం ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రిలో మహిళ జర్నలిస్టులకు ఆరోగ్య మేళా నిర్వహించారు. మేళాను సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళా జర్నలిస్టులకు ఆరోగ్య మేళా పథకంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించడం సుభసూచకమన్నారు. మహిళల ఆరోగ్య రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రాధన్యతనిస్తుందని తెలిపారు. ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంటెండ్ డాక్టర్ పీ.గోపాల్, డాక్టర్ మోతె నవత తదితరులు పాల్గొన్నారు.



శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో ఉచిత కంటి పరీక్షలు





నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ కంటివెలుగులో భాగంగా హంటర్‌రోడ్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో రెండవరోజు ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్ వారి సహకారంతో ఏర్పాటైన ఈ శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ళ అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ జలవనరుల అభివృద్ధి చైర్మన్ వి.ప్రకాష్‌కు డాక్టర్ రోహిత్‌కుమార్ కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళ అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వి.ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంతో రెండవ విడత తెలంగాణ కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మొదటిరోజు 130 మందికి, రెండవరోజు 80 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయస్వామి కాలనీ కమిటీ అధ్యక్షులు పేర్యారి శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్‌రావు, కోశాధికారి ప్రకాశ్, భద్రయ్య, కార్యవర్గసభ్యులు కత్తి రమేష్, పిచ్చిరెడ్డి, మహేందర్‌రావు, ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తిరునగరి ప్రభాకర్, ప్రధానకార్యదర్శి సంపత్‌రావు, వైస్ ప్రెసిడెంట్ పద్మజ, యుగేందర్‌రెడ్డి,పూర్ణచందర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం : మాజీ ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



పార్టీకి మీరే బలం.. మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని ఖాదర్‌పేట, గొల్లభామ తండా, సూర్యాపేట తండా, గొల్లపల్లి, అడ్డబడ్డతండాల్లో హాత్‌సేహాథ్ జోడో యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నారని అధికారంలో కొనసాగే హక్కు బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు లేదు అని వ్యంగ్యాస్త్రాలు విసురుతూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు ఫీజు రియంబర్స్‌మెంట్ తోపాటు దళిత ,గిరిజన, మైనార్టీ ,బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తు తీర్చిదిద్దింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అన్నారు.

రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి అందిస్తామని, ఒకేసారి రూ.2లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు ఎకరాకు రూ.15వేలకు పెంచుతామని, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, అదేవిధంగా భూమిలేని ఉపాధిహామీ కూలీలకు నెలకువేయి చొప్పున ఏడాదికి రూ.12వేలు వైద్యం కోసం ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఆసరా పింఛన్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఉపాధిహామీ పథకంలో పని దినాలు ప్రతి కుటుంబానికి 300రోజులు పని కల్పిస్తూ, రోజు వేతనం 250 తగ్గకుండా ఇస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తప్పెట రమేష్, సర్పంచ్ తూ టి పావని రమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రావణ్, యూత్ అధ్యక్షుడ బండి హరీష్, పులిచేరు రాజేందర్, కూస సుదర్శన్, భూక్య సురేష్, దేవేందర్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీల ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేసి తీరని అన్యాయం చేశారని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని గోవిందాపూర్, పెద్దకోడెపాక, జోగంపల్లి, మైలారం గ్రామాలలో ఆయన హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం చేపట్టారు. ఈ యాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారం చేపట్టి తొమ్మిదేళ్ల గడుస్తున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని, కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని విమర్శించారు. ఈ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు వెలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే బెల్ట్ షాపులను బందు చేయిస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా చుక్క నీరు పారిన పాపాన పోలేదన్నారు. వ్యవసాయ భూములకు పారే నీరంతా కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల ద్వారా వస్తున్నవేనని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులు, రైతుల ఆకలిచావులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదన్నారు. నాయకులకు పర్సంటేజీల మీద ఉన్న ధ్యాస గ్రామాల అభివృద్ధిపై లేదని విమర్శించారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఆయన వీరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి మోడీ అదాని ఆర్థికంగా ఎదగడానికి మాత్రమే కృషి చేస్తున్నారని విమర్శించారు. అదాని వ్యవహారం ప్రపంచ వేదికగా బట్టబయలైన విషయాన్ని దాచిపెట్టడానికి పార్లమెంటులో రాహుల్‌గాంధీ మాట్లాడిన మాటలను రికార్డులనుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మోడీ మరో నియంతలా మారి ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. ఈయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మారపల్లి రవీందర్, చిందంరవి, నిమ్మల రమేష్, మొట్టె కిరణ్, కట్టయ్య, రాజు, రజినీకాంత్, శ్రీనివాస్, ప్రభాకర్, కుమార్, భద్రయ్య, శ్రావణ్,కిరణ్, కుమారస్వామి,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును వేరే చోటుకు మార్చండి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నా డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును వేరే చోటుకు మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సోమారం గ్రామంనుండి మా గ్రామానికి వచ్చే దారి ఆర్ అండ్‌బి రోడ్డును ఆనుకొని ఉన్న 12 ఫీట్ల రహదారి ఉంది. మాకు ఈ దారి మాత్రమే మాకు ప్రదానం. ఇలాంటి రోడ్డు మూలమలుపు వద్ద సీసీ రోడ్డును మూడు ఫీట్ల వరకు ఆక్రమించుకొని అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. దీనివలన మా గ్రామానికి నిత్యవసరాలు తీసుకువచ్చే లారీ గాని, కార్గో బస్సు గాని, హార్వెస్టర్ మిషన్ గాని, మరియు ఇతర భారీవాహనములు రాకుండా నిరోధించబడుతుంది. ఒకవేళ విగ్రహానికి ఏదైనా వెహికల్ తగిలి అంబేద్కర్ విగ్రహము నేలకొరిగే ప్రమాదం లేకపోలేదు.అందువలన ఆటంకాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉన్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు.తద్వారా అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్కడ కాకుండా వేరే చోట నెలకొల్పడం వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని స్పష్టం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన మొండాది లక్ష్మి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల నవీన్ లు శుక్రవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. పరా మర్శించిన వారిలో పెద్దాపురం గ్రామ సర్పంచ్ కమల రాజేశ్వరరావు, పద్మశాలి సంఘం అధ్యక్షులు మొండ్రాతి శ్రీను,కక్కర్ల కమల్ హాసన్, మొండ్రాతి వెంకటేశ్వర్లు, మొండ్రాతి కృష్ణ, ముద్ర గోపాల్, తదితరులు ఉన్నారు.

పుణ్యక్షేత్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ సహాయమాత పుణ్యక్షేత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని సెయింట్ ఆంథోని దేవాలయ విచారణ గురువులు ఫాదర్ కే జోసెఫ్ కోరారు.వరంగల్ నేత్రాణులు మహాగణ ఉడుముల బాల పీఠాధిపతుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని గురు నిలయంలో సహాయ మాత పుణ్యక్షేత్ర కమిటీ సభ్యులు, దేవాలయ సంఘ పెద్దల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు కే జోసెఫ్, సహాయ మాతకమిటీ అధ్యక్షులు బొడ్డు ప్రభుదాస్ మాట్లాడారు. మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల క్రితం సహాయం మాత నేలకొని ఉన్న పుణ్యక్షేత్రన్ని కులాలకు, మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొని తల్లి దీవెనలు పొందాలని కోరారు. పాప కలాంకాన్ని తుడిచి వేయుటకు దేవుడు ఎన్నుకున్న పుణ్యశ్రీ మరియా మాతఅని, ఆ తల్లి ద్వారా మానవాళికి రక్షణ వచ్చిందని తెలిపారు. ఈ ఆదివారం రోజున జరిగే ఈస్టర్ పండుగలో వరంగల్ నేత్రాణులు మహాగణ ఉడుముల బాల సారథ్యంలో సహాయ మాత పుణ్యక్షేత్రా ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పార్లమెంటు సభ్యులు పసునూరి దయాకర్ విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బొడ్డువాసుదేవ్, పొలిమేర గోపాల్,బొడ్డు కుమార్, మాచర్ల రవీందర్, బొడ్డు సోమయ్య, పొన్నాల జడ్సన్, బొడ్డు లెనిన్, గబ్బెట చార్లెస్, బొడ్డు కరియప్ప, ఇసంపల్లి రమేష్, మాచర్ల ప్రవీణ్, బొడ్డు సురేందర్, పొడి శెట్టి కరుణాకర్,గంగారపు కమలాకర్, మాచర్ల ఏలియా,సహాయ మాత కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

నవతెలంగాణ-మట్టెవాడ



వినియోగదారుల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ ముందుకు వెళుతున్నదని వినియోగదారుల హక్కులు, వారికి జరుగుతున్న మోసాల పట్ల అవగాహన ప్రజల్లోకి విస్తతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పైన కూడా ఉన్నదని ది నేషనల్ రైట్ కమిషన్ ఫౌండర్ చైర్మన్, డాక్టర్ సాయి రమేష్, అడ్మినిస్ట్రేషన్ జాతీయ చైర్మన్ రామానుజ స్వామి అన్నారు. వినియోగదారులకు వస్తువు కొనుగోలు చెల్లింపులపై జరుగుతున్న మోసాలకు సంబంధించిన కరపత్రాలను ది నేష్నల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ వరంగల్ చైర్మన్ దేవ సాంబమూర్తి ఆధ్వర్యంలో గురువారం వరంగల్ చౌరస్తాలోని వినాయక గ్రాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్‌గా సాంబమూర్తిని ప్రకటించడంతోపాటు నూతన మెంబర్లకి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం విలేకరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కన్స్యూమర్ రైట్స్ అంటేనే వినియోగదారుల హక్కులు అంటే ఏంటో తెలుసు కోవాలని 1986 లో వచ్చిన కన్స్యూమర్ యాక్ట్ చట్టంపై నేటికీఎవరికి అవగాహన లేకపోవడం బాధాకరమని అన్నారు. వినియోగదారులను మోసం చేస్తే శిక్షించే అనేక చట్టాలు ఉన్నాయని ఆ చట్టాల పైన ప్రజల్లో అవగాహన కలిగించి కోర్టు ల ద్వారా న్యాయం అందించడమే బాధ్యతగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్‌ముందుకు పోతుందన్నారు. వరంగల్ జిల్లా వినియోగదారులకు అండగా ఉంటూ వారి తరపున పోరాడటానికి ది నేషనల్ కన్స్యూమర్ రైటు కమిషన్ వరంగల్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. తమకు ఏ విషయంలోనైనా మోసపో యినట్లు వినియోగదారులు గ్రహిస్తే 24 గంటలు పని చేసే జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 8019493419 కి కాల్ చేసి తమను సంప్రదించొచ్చని కన్స్యూమర్ కోర్టులో ఏ విధంగా పోరాడాలో తాము మార్గాన్ని చూపెడతామని ది నేషనల్ కన్స్యూమర్ రైటు కమిషన్ వరంగల్ చైర్మన్ దేవ సాంబమూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సెక్రెటరీ శ్రీజేయం చారి, జాయింట్ సెక్రటరీ దేవా సతీష్ , జాయింట్ సెక్రెటరీ శ్రీ ఎం జగదీశ్వర్ , మెంబర్స్ పుల్లూరి వీరన్న, వల్లాల శైలజ, ఆకుల శంకర్ లింగం, ఎం విజయ్ కుమార్, పాల్గొన్నారు.

మండల వాసులకు దళిత రత్న అవార్డు



నవతెలంగాణ-రాయపర్తి

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని గురువా రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పులఈశ్వర్ చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన ఐత యాకయ్య ఐతమల్లేష్‌లకు దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన బాబు జగ్జీవన్‌రామ్ జ యంతి సందర్భంగా అవార్డులు ఇవ్వడం సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఐత సంపత్, ఐత యాకూబ్, ఐత యాక య్య లక్ష్మణ్, సోమయ్య శ్రీనివాస్, సంపత్, దయాకర్, బాబు, అశోక్ పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పర్వతాల శివాలయం గుడికి భక్తుల సౌకర్యార్థం కొండమీదకు ప్రవేశం కోసం మెట్లపైకి వెళ్ళడానికి వేసవి కాలం దష్ట్యా భక్తురాలు ఉప్పల ఇంద్రాదేవి కనకయ్య గురువారం రోజురోజుకు పెరిగిపోతున్న ఎండ తీవ్రత దష్ట్యా తమ సొంత ఖర్చులతో రూ.లు 6 వేలతో గ్రీన్ మ్యాట్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ,అర్చకులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొల్లెద్ల రజిత రఘుపతిరెడ్డి అన్నారు. మండలంలోని సూరంపేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచిత కళ్ళద్దాలు పొందాలని, శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఎంజీఎంకు రిఫర్ చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్రాలను సంరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి సాయికష్ణ, ఉపసర్పంచ్ పావురాలస్వాతివెంకటేష్,పంచాయతీ కార్యదర్శి సంతోష్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గొండి : ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ముదురుకోల శారదకష్ణ అన్నారు. రెండవ విడత కంటివెలుగు మీ ఇంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని చలపర్తిలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ఎంతో మంచిదాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కావ్య, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా యూనియన్

నవతెలంగాణ-హన్మకొండ



తోటి ఆటోడ్రైవర్ అనారోగ్యంతో మరణిస్తే ఆ కుటుంబానికి అండగా ఉన్నామని బరోసా ఇచ్చారు తోటి ఆటో యూనియన్ నాయకులు ఇటీవల హన్మకొండ న్యూ శాయంపేట ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ బద్రి అనారోగ్యంతో మరణించాడు అయితే భద్రి కుటుంబానికి అండగా నిలబడ్డారు. న్యూ శాయంపేటకు చెందిన శ్రీ శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ తలో చేయి వేసి 30 వేల రూపాయల పొగు చేశారు.

గురువారం భద్రి కుటుంబానికి శ్రీ రాజ రాజేశ్వరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భద్రి కుటుంబానికి రూ.30 వేల అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షులు గంద్రతి రాజు, క్యాషియర్‌ఏ భాస్కర్, ఎల్.సంజీవ, ఎల్.సంజీవ, పి సారయ్య, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో కన్నీరు పెట్టిస్తున్న 'బలగం'

నవతెలంగాణ-సంగెం



బలగం సినిమా చూస్తూ తన బంధువులను, ఆత్మీయులను, చనిపోయిన పెద్దలను తలుచుకొని కాట్రపల్లి కన్నీరు పెట్టింది. వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రిగ్రామంలో సర్పంచ్ పులుగు సాగర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో బలగం సినిమా ప్రదర్శన చేయించారు. ఈ సినిమా ప్రదర్శన కి ఊరు ఊరంతా గ్రామపంచాయతీ ఆవరణలో ఒక్క దగ్గరికి చేరి తిలకించారు. బలగం సినిమాతో ఊరి జనమంతా ఒకే దగ్గరికి చేరి సినిమా చూడడం,అందుకు సర్పంచి వ్యయప్రయాసలకు ఓర్చి ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బలగం సినిమా ప్రదర్శిస్తున్న సమయంలో సినిమాలో కొమురయ్య తమ్ముడిగా, పెద్దమనిషిగా నటించిన కళాకారుడు బాబు హాజరైనారు. అక్కడికి వచ్చిన ప్రేక్షకులకు తన వంతుగా కృతజ్ఞతలు తెలిపి మాట్లాడుతూ ప్రేమానురాగాలు, బంధు బలగం గురించి ఉపన్యసించారు. వార్ధక్యంలో ఉన్న తల్లిదండ్రుల మనసును నొప్పించవద్దని అందరూ కలిసి ఉంటేనే ఆత్మ తృప్తిగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు పులుగు సాగర్ రెడ్డి మణాళిని,ఉప సర్పంచ్ జల్లిక రజిత ఐలయ్యరైతుబంధు కన్వీనర్ మిలుకూరి మణెమ్మ రామ చంద్రారెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, కారోబార్ దంపతులు, వల్లెం రమాసూదన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చింతి రెడ్డి తిరుపతిరెడ్డి, ధర్మారెడ్డి, రమేష్, భరత్‌రెడ్డి, గణేష్,వార్డు సభ్యులు,మీడియా మిత్రులు, వివిధ పార్టీల నాయకులు,మహిళలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

మిద్దెపాక రవీందర్‌కు దళితరత్న అవార్డు

నవతెలంగాణ-ఐనవోలు



డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందజేసిన దళిత రత్న అవార్డులను హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితా రాణి, ఉత్సవ కమిటీ చైర్మన్ మేడి పాపయ్య చేతుల మీదుగా హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఉడుత గూడెం గ్రామానికి చెందిన మిద్దెపాక రవీందర్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గతఅనేక సంవత్సరాలుగా సామాజిక ఉద్యమంలో చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ కు కతజ్ఞతలు తెలిపారు.

ఇప్పటినుండి దళితుల సమస్యలపై ఎక్కువగా పరిష్కారాల కోసం కషి చేస్తానని తెలిపారు. తనతో సామాజిక ఉద్యమమునకు సహకరించిన నాయకులకు, మీడియా మిత్రులకు కతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు


నవతెలంగాణ-పర్వతగిరి




కార్యకర్తలేపార్టీకి పట్టు కొమ్మలు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమా ర్, మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. ముఖ్య కార్యకర్తల సమ్మేళనంలో భాగంగా పర్వతగిరి మండలంలోని ఏబి తండా, చేరుకొమ్ముతండా, దౌలత్ నగర్, ఇస్లావత్ తండా గ్రామాలలోని మండల సమన్వయ కమిటీ ఆయా గ్రామాల ఇన్చార్జులు,మరియు గ్రామ సమన్వయ కమిటీ, అనుబంధ సంఘాల తో 100 ఓట్ల బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమన్వయ కమిటీ సభ్యులు 100 ఓట్ల బాధ్యులతో సమస్యల పైన మాట్లాడారు.ఆయా గ్రామాలలో పలు అభివద్ధి పనుల తో పాటు పెండింగులో ఉన్న సమస్యల పైన ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి మరింత అభివద్ధి జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అన్నారు.ప్రభుత్వ చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు స్వచ్ఛందంగా ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ తరగతుల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్న స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న కషిని గడపగడపకి తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప సర్పంచులు 100 ఓట్ల బాధ్యులు అనుబంధ కమిటీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 07.04.2023







కూలీ డబ్బుల విషయంలో ఘర్షణ

ఇరువురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

కూలీ డబ్బుల విషయంలో ఇరువురు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగి కర్రలతో దాడి చేసిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన మేడ శంకర్, దుగ్గిరాల ఉపేందర్‌లు అనే వ్యక్తులు ఒక కాంటాక్టర్ వద్ద కూలీకి వెళ్తున్న క్రమంలో ఇరువురి మధ్య కూలీ డబ్బుల విషయంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో మాట మాట పెరిగి ఉపేందర్, శంకర్‌లు పరస్పరం దాడులు చేసుకోగా బాధితుడు శంకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

కన్నుల పండువగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

నవతెలంగాణ-గార్ల



స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో శ్రీ దేవి, భూ దేవి, గోదా దేవి సమేత నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కాందారి లక్ష్మీనారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి దంపతుల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీటలపై బనుకు శ్రీనివాస్ యాదవ్-ప్రమీల, బణుకు ఓబుల్ రాజు- అన్నపూర్ణ, మాటేటి హరిప్రసాద్-పద్మ దంపతులు కూర్చున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

మోరీనీ రిపేరు చేయకుంటే ధర్నా నిర్వహిస్తాం

కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ జిల్లా కేంద్రం నుండి నెల్లికుదురు మండలా కేంద్రానికి దగ్గర ఉన్న వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్నటువంటి మోరిని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు రిపేరు చేయకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ఆఫీసు ముందు ధర్నా నిర్వహిస్తామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రిపేర్‌లో ఉన్న మోరి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మండలానికి చేరుకొని వ్యవసాయ రంగ పనిముట్లను మందు బస్తాలను వివిధ రకాలైన పనులపై వివిధ రకాలవాహనాదారులు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు అంతే కాకుండా కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు పడి వాహనదారులకు గాయాల పాలు అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని అన్నారు. ప్రజలు వాళ్ళ కావాల్సిన వివిధ రకాల వస్తువులను తీసుకెళ్లి సమయంలో ఆ మోరీ రిపేర్‌లో ఉండడంవల్ల వద్ద పైనుంచి వచ్చేటువంటి నీరు మోరిలో నుండి బయటకు రాకుండా పైనుండి వచ్చి గుంతలుగా ఏర్పడి నీటి నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని అన్నారు. మండలం నుండి జిల్లా కేంద్రానికి జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర రాజధానికి ప్రజాప్రతినిధులు అధికారులు ఎంతోమంది వస్తూ పోతుంటారని అయినప్పటికీ ఈ మోరిని రిపేరు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ గౌడ్, యాకూబ్ ఎల్లారెడ్డి, మనీ, గుగులోతు కిషన్ పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గొరిగేసంపత్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది.మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి వాజపేయి విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల బూత్ కమిటీ బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎదునూరి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల బాబు, కేమిడీ నాగరాజు, ఎడ్ల వసంత్, కిమిడి వీరస్వామి, ఎడ్ల ఆంజనేయులు, కేమిడి మల్లేశం, దూసరి విజయ్ కుమార్, చౌదర్పల్లి సతీష్, కెలపు నాగరాజు, జుట్టు యాకేష్, కేమిడీ పరుశరాములు, లింగాల ఆదిత్య, నకిర్త మల్లేష్, పులకరం యాకయ్య, నకిర్త నాగరాజు, నాకిర్త రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి : భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో గల బస్టాండు సమీపంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాలకుర్తితో పాటు పలు గ్రామాల్లో బిజెపి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు లేక రామ్మోహన్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ రెండు స్థానాలు ఉన్న భారతీయ జనతా పార్టీ లోకసభలో 303 స్థానాలతో అత్యధిక మెజారిటీతో కేంద్రంతో పాటు అత్యధిక రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందని అన్నారు. రానున్న రోజులలో కేంద్రంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం అని ఆ దిశగా ప్రతీ భారతీయ జనతా పార్టీ కార్యకర్త పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలువెరు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవికుమార్, నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పెంతల మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, నాయకులు పూజారి మహేష్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన పార్టీ బీజేపీ

రాష్ట్ర నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి పెదగాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరులో ఘనంగా నిర్వహించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ బీజేపీ జెండాను ఎగురవేశారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇద్దరు ఎంపిలతో ప్రస్థానం ఆరంభించి నేడు 303 పార్లమెంట్ సభ్యులు, దేశంలోని 18రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ 12కోట్ల మంది సభ్యత్వం కలిగి ఉండి నేడు ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన పార్టీగా ప్రఖ్యాతి గాంచింది అని కొనియాడారు. దేశం ఫస్ట్ పార్టీ నెక్స్ట్ అంటూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ఎల్లప్పుడూ ఈదేశం ధర్మం కోసం అనునిత్యం తపిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి, అద్వానీలు పార్టీని దేశవ్యాప్తంగా నిర్మాణం చేసి నేటి పటిష్ట స్థితికి కారణభూతులలైతే నరేంద్ర మోడీ, అమిత్‌షాలు బూత్ స్థాయి నుంచి పటిష్టం చేసి ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన పార్టీగా మార్చివేశారని తెలిపారు.లక్షలాది మంది కార్యకర్తలు కేవలం సిద్ధాంతం కోసం నీతి నిజాయితీ నిబద్ధతతో పని చేసి ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా పనిచేయడం కేవలం బీజేపీలోనే సాధ్యం అని తెలిపారు. బీజేపితోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ నేత్రత్వంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు,ప్రక్రతి విపత్తు సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి సామాజిక ఉద్యమ పార్టీగా అవతరించింది అని తెలిపారు. బీజేపి అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తూ, సామాజిక న్యాయం కేవలం బీజేపీతోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, జిల్లా నాయకులు జలగం వెంకన్న, అన్నం మధుసూదన్ రెడ్డి, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, రాయపురం రాజకుమార్, వినయ్ శర్మ, జలగం రవి,విజయ్ కుమార్, గంధం రాజు, గుండా సురేష్, శివ, శివసాయి, నర్కుటి ఛలపతి రాజ్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వేతనం కోసం డీలర్లు ఉద్యమించాలి

డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

హక్కుల సాధనతో పాటు గౌరవ వేతనం కోసం డీలర్లు ఐక్యంగా ఉద్యమించాలని డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాలకుర్తి మండల డీలర్ల సంక్షేమ సంఘం మండల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు రేషన్ డీలర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూడు నెలలుగా కమీషన్ రాకపోవడంతో రేషన్ డీలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రేషన్ డీలర్లకు కమీషన్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదాం నుండి బస్తాకు మూడు, నాలుగు కిలోల బియ్యం తక్కువ వస్తుండడంతో విజిలెన్స్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని, డీలర్ల పై కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. డీలర్ కుటుంబ సభ్యులందరికీ వర్తించే విధంగా హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్‌గా గుర్తించి మరిన్ని నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. కారుణ్య నియామకాల ద్వారా నియమితులయ్యే వారసుల వయోపరధి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. హైదరాబాదులో రేషన్ భవన్ నిర్మాణానికి 1000 చదరపు గజాలు, జిల్లా కేంద్రాల్లో 500 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ పాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ డీలర్ల ద్వారా అనేక సమాచారం అందుతుందని అన్నారు. రేషన్ డీలర్ల సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని కొనియాడారు. రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ పాల్ సింగ్ నాయక్‌తో పాటు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, ఏఆర్ఐ రాకేష్‌లను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా చత్రు నాయక్‌ను రేషన్ డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు బొగ్గారపు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కమ్మగాని రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సోమేశ్వర్, ఉపాధ్యక్షులుగా రేణుక రఘుపాల్ రెడ్డి, ఆర్.ఉపేంద్ర భీమన్న, ప్రధాన కార్యదర్శులుగా గుగ్గిళ్ళ సుగుణ రామస్వామి, కొడిశాల శోభారాణి బాబు, సహాయ కార్యదర్శులుగా అనిత రమేష్ రావు, హరిత యాకయ్య, ఆంజనేయులుతో పాటు



సలహా సంఘం మహిళా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మోహన్, స్టేషన్‌గన్పూర్ డివిజన్‌అధ్యక్షులు జీ.మొగిలి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు కే.అంజనేయులు, ఇంద్రారెడ్డి, గుడికుంటతండా సర్పంచ్ బానోతు క్రాంతి, యాకూబ్ నాయక్, ఏలూరి యాకన్న పార్వతి, సోమన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు పని లేకుండా చేసిండు సీఎం కేసీఆర్

మోడీ ప్రభుత్వం ప్రజలకి ఏం మేలు చేయలే - కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



భారత రాష్ట్ర సమితి అధినేత సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు మేలు కలిగే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ, ప్రతిపక్షాలకు పని లేకుండా చేసిండని కవి, రచయిత, గాయకుడు, వక్త, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో పరిధి చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో క్లస్టర్ పరిధిలో గ్రామాల పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, విశిష్ట అతిథిగా జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలకు కేంద్రంగా తెలంగాణ విరాజిల్లుతుందని, ఎండకాలంలో సైతం రైతుల మేలుకై సాగునీరు అందిస్తూ, నిరంతర విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వమని, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రైతు బంధు, భీమా, గిట్టుబాటు ధర అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. కరోనా విపత్తులో సైతం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినదని అన్నారు. దేశ అభివృద్ధిలో, ఐటీలో ముందుకు సాగుతున్న హైద్రాబాద్ కడుపులో కత్తి పొడిచేందుకు బీజేపోల్లు చూస్తున్నారని అన్నారు. బిజెపి వస్తే తెలంగాణలో అమలవుతున్న పథకాలు బందవుతునాయని అన్నారు. మోడీ సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదం ఒక్కరికైనా మేలు జరిగిందా అని ప్రశ్నించారు. బీజేపి పాలిత రాష్ట్రాల్లో డబల్ ఇంజన్ సర్కారులో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెట్రేగి పోతున్నాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా పాలన సాగిస్తున్నారని దేవాదుల ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రారంభించింది కానీ, తద్వారా ఏ విధమైన మేలు జరగలేదని, సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు గాక, పలు ప్రాజెక్టులనునిర్మించి,గోదావరి జలాలను రప్పించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. రాజయ్య అంటే గౌరవమని తాను ఈ నియోజక వర్గ అభివృద్ధిలో చురుగ్గా చేస్తున్న పనితీరుపై ప్రశంసించారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళగా, మండల అధ్యక్షురాలిగా, ఎంపిపి బొమ్మిశెట్టి సరితాబాల రాజు తీరును బట్టి మెచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ, నియోజక ప్రజలే దేవుళ్ళుగా భావించి, తన తుది శ్వాస విడిచే వరకూ ప్రజా క్షేత్రంలో నిరంతరం ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఏడవెళ్లి క్రిష్ణా రెడ్డి, నియోజక వర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఆకుల కుమార్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, సర్పంచులు కందుల రఘుపతి,అంజలీ దేవి,సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, డైరెక్టర్లు రంగు హరీష్, రాజన్ బాబు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈ నెల 11న నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభను

విజయవంతం చేయండి

జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ఆసోద భాస్కర్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈనెల 11వ తేదీన మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్లో నిర్వహించబోయే మాలల ఆత్మ గౌరవ సమ్మేళన సభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్, జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అధ్యక్షతన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న మండల కేంద్రంలోని మాలల ఆత్మ గౌరవ సమ్మేళనానికి భారీగా మాలలు కలిసి రావాలని పిలుపు నిచ్చారు. మా మాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. మా దళితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలని అన్నారు. దళిత బంధు పథకం మా మాల సోదరులందరికీ వర్తించే విధంగా కృషి చేయాలని అన్నారు. రాజకీయంగా అభివృద్ధి చెందినందుకు మాకు కృషి చేయాలని అన్నారు. రాజకీయంగా మాలలు బలోపేతం చేయుట, మాల సామాజిక ఉద్యమాలతో పాటు బీసీలను కలుపుకొని రాజకీయ ఉద్యమం చేయడం కోసం ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా అధికారులు నిర్వహించాలని, నెల్లికుదురు మండల కేంద్రంలో అంబేద్కర్ కమిటీ హాలు నిర్మించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి ప్రకాష్, జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, రాష్ట్ర నాయకులు అనపర్తి వీరన్న, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, గౌరవ సలహాదారులు పత్తి దర్గయ్య, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, ఆరే ఐలయ్య, మండ శ్రీకాంత్, గార రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఇన్విజిలేటర్‌ను తొలగించడం సరికాదు

నవతెలంగాణ-కొత్తగూడ

ఈ నెల 5వ తేదీన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సబియా మహదత్‌ను ప్రశ్నపత్రం బయటకు వచ్చినందుకు బాధ్యులను చేస్తూ ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇన్విజిలెటర్‌ను తొలగించడం పై పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది నేరానికి మించిన శిక్షగా పరిగణిస్తున్నామన్నారు. సస్పెండ్ చేసి విచారించాల్సింది పోయి ఉద్యోగం నుండి తొలగించడం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆమె ఎలాంటి తప్పు చేయలేదని ప్రశ్నపత్రం బయటకు రావడానికి సహకరించలేదని అక్కడున్న పరిస్థితిలే చెబుతున్నాయన్నారు. మొదటి అర్ధగంట విద్యార్థుల హాజరు, జవాబు పత్రాలపై సంతకం చేయడం, ఓఎంఆర్ షీట్ పై సంతకం చేయడం, విద్యార్థులను క్రమపద్ధతిలో కూర్చుండ బెట్టడం, హాల్ టికెట్స్ వెరిఫై చేయడం లాంటి పనులలో ఇన్విజిలేటర్ బిజీగా ఉంటారని, ఇదే అదునుగా బయట వ్యక్తులు చెట్టు పైకి ఎక్కి కిటికీ ద్వారా చేయిజాపి ప్రశ్నపత్రం ఫోటో తీయడం,రెప్పపాటులో జరిగి పోయిందన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారని అలాంటప్పుడు ఇది భద్రతాపరమైన లోపమే తప్ప ఆమె ఎలాంటి నేరంచేయలేదని భావిస్తున్నామన్నారు. ఇంతకుముందు ఇన్విజిలేటర్ తప్పుచేశాడని తేలితే పరీక్షల విధుల నుండి తొలగించేది లేదా సస్పెండ్ చేసేది కానీ ఉద్యోగం నుండి తొలగించడం మొదటిసారిగా చూస్తున్నామని చెప్పారు. అధికార,ప్రతిపక్ష పార్టీలు రాజకీయ చదరంగంలో విద్యార్థులను అటు ఉపాధ్యాయులను పావులుగా వాడుకుంటూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఒత్తిడిలేని సహజ వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడంలేదని,ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని భయపడుతున్నారని తెలిపారు. ప్రతి పౌరునికి ఉన్నట్టే ఉపాధ్యాయులకు కూడా మానవహక్కులు పౌరహక్కులు చట్టాలు న్యాయవ్యవస్థ ఉంటుందని పెద్ద మనసుతో మానవీయకోణంలో ఆలోచించి సబియ మదహత్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మరోసారి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆమెతో పాటు ఉద్యోగం నుండి తొలగించిన ఇతర ఉపాధ్యాయులను కూడా తగు విచారణ జరిపి విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

గరీబోళ్ల స్థలాలు లాక్కుంటే ఊరుకోం

అంతలా కావాలంటే మీ ఫాం హౌజ్‌ల్లో పెట్టుకోండి - కాంగ్రెస్ నేత బక్క జడ్సన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అబివృద్ధి పేరిట గరీబోళ్ల స్థలాలు లాక్కుంటే ఊరుకోబోమని కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం డివిజన్ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిల్పూర్ మండలం వంగాలపల్లి, నష్కల్ గ్రామాల్లో ఉన్న దళితుల భూములు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాంలో పేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయగా, 60 ఏళ్లగా తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. కాగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నా కేసీఆర్, గద్దె నెక్కిన తర్వాత ఇచ్చిన హామీ విస్మరించి, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకపోగా, దళితులకున్నటువంటి భూమిని బలవంతంగా లాక్కోవడం ఏంటని మండి పడ్డారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్థానికదళిత ఎమ్మెల్యే రాజయ్య అసమర్థత వల్ల దళితుల భూముల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పేరిట ప్రభుత్వం నిర్మిస్తాననడం సిగ్గుమాలిన పనిగా వర్ణించారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, గడిచిన మూడు నెలలుగా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేదని అన్నారు. కొత్తగా ఉపాధి పేరిట దళితుల భూముల్ని లాక్కోవడం సరికాదని, రాష్ట్రంలో లక్షా 70వేల ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సుమారుగా 50 కుటుంబాలు బతుకుతున్న ఈ ప్రాంతంలో నిరుద్యోగ ఖాళీలు నింపకపోగా, పేపర్ల లీకుల పేరిట కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి దళిత ఆస్తుల్ని దాచి పెట్టేందుకే సహకరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు నోటీసులు సైతం బేఖాతరు చేస్తూ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతగా అభివృద్ధి చేయాలంటే, నాయకుల ఫాంహౌజ్‌లల్లో ఫుడ్ ప్రాబసెసింగ్ యూనిట్ నిర్మిస్తే బాగుంటుందని హితవు పలికారు. ఇప్పటికైనా దళితుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరూరి శ్రీనివాస్, గంటే ఉపేందర్, చాగంటి అనిల్, ఎడ్ల రవీందర్, రాజేష్ ఖన్నా, రామస్వామి, ప్రమీల, సరోజ, అమేల్య, వెంకటస్వామి, సుధాకర్, వినోద్, వినయ్, పాశం సామ్యేల్, తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలు మూయించడం సరికాదు

నవతెలంగాణ-బయ్యారం



కొంత మంది రాజకీయ నాయకుల లబ్ది కోసం ఇటుక బట్టీలు మూయించడం సరికాదని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గంధంపల్లి, కొత్తపేట, నామలపాడు పరిధిలో ఉన్న పెంకు ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలకు గత 40 సంవత్సరాలుగా బయ్యారం పెద్ద చెరువు నుండి మట్టి తోలకాలు కొన సాగుతున్న విషయం అందరికీ తెలిసినదేనని, ఇటుక బట్టీలు మరియు పేంకు ఫ్యాక్టరీల యజమానులు ప్రభుత్వ శాఖల నుండి లైసెన్సులు మట్టితోలకాలకు అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి పన్నులు (రాయల్టీలు) కట్టి చెరువు నుండి మట్టి తోలుకుంటున్నారని, చెరువు నుండి మట్టి తోలుకోవడం వల్ల ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందని, చెరువుల్లో పూడిక తగ్గటం వల్ల రైతులకు ప్రయోజనమేనని పేర్కొన్నారు. ఇటుక బట్టీలపై ఆధారపడి వేల మంది కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, ప్రత్యక్షంగా పరోక్షంగా మరికొన్ని వేల కుటుంబాలు జీవిస్తున్నాయని, చెరువు నుండి మట్టి తవ్వకాలు ఆపాలని ఇటుక బట్టీలు మూయించాలని కొంత మంది స్వార్థపరులు వారి మనుగడ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి పద్ధతులను మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, లక్ష్మానాయక్, నాగ నాయక్, మండల ప్రచార కార్యదర్శి భూక్య చిరంజీవి నాయక్, మండల కార్యదర్శి రాఘవేంద్ర నాయక్, రామచంద్ నాయక్ పాల్గొన్నారు.


బూత్ శక్తి కిరణ్ అభియాన్ పై అవగాహన

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బూత్ శక్తి కిరణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గొరిగే సంపత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఇన్చార్జి పాపారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతి ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వాసం మునిందర్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి ఈసం నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రూప్లా, మండల కోశాధికారి తుపాకుల పరశురామ్, సతీష్, బిక్షపతి, వాసు, యాకంబ్రం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పేదల గృహాలు కూల్చడం అన్యాయం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ - ములుగు

పేదల గృహాలను కూల్చడం అన్యాయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు పక్కన ఉన్న గృహాలను తహసిల్దార్, సిబ్బందితో వచ్చి ఒక ఇంటి గోడను కూల్చి భయభ్రాంతులకు గురి చేశారు. అందులో ఒకతను పురుగుల మందు తాగాడు. మరో గర్భిణి భయంతో మూర్ఛపోయింద. ఈ సందర్భంగా సదరు గృహాలను ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. 30 ఏండ్ల క్రితం కొనుగోలు చేసి హమాలీ కార్మికులుగా పనిచేస్తూ వచ్చే అరకొర ఆదాయం తో జీవిస్తూ అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారన్నారు. నేడు తహసిల్దార్ దౌర్జన్యం చేయడమేంటని అన్నారు. అసైన్డ్ భూములను తీసుకోవాలనుకున్న తహసిల్దార్, అలాంటి భూములను పెద్దలకు ఎలాకట్ట బెటారని అన్నారు. గృహాలను కూల్చకుండా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పెద్దల ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు నివాస స్థలాలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాదితులు అల్లూరి సుధాకర్, లెంకలపెల్లి స్వరూప, మాసు సరిత, బోయిని లలిత,తుమ్మ చెంచయ్య, ఇష్టభోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి హెూమం, ప్రత్యేక పూజలు కొనసాగాయి. వేదపండితులు శ్రీరాంబట్ల క్రిష్ణమోహన్ శర్మ, సాయిశర్మ లవకుష్ హెూమం జరిపించారు. అనంతరం శ్రీదత్తాత్రేయ స్వామిని దర్శణం చేసుకుని వేదపండితులు ఆశీర్వదించారు. అల్లాడి చంద్రమౌళి, మహేష్, కారెంగుల శ్రీనివాస్ గౌడ్, మారగోని వెంకటేష్ గౌడ్, రాజబాపు గౌడ్,కార్తీక్ గౌడ్, తుల్సెగారి మల్లయ్య, కిషోర్, కుమార్‌గౌడ్, సత్యం పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో పాటు కాళేశ్వరం, సూరారం, బెగులూర్, అన్నారం అంబటిపల్లి, బొమ్మపూర్ మహాదేవ పూర్ హనుమాన్ ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంతమంది భక్తులు నూతనంగాహనుమాన్ దీక్ష తీసుకోగా మరికొంతమంది దీక్ష విరమించారు. సూరారం శివాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్న పత్రాల లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ -ములుగు



రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం దారుణమని రాజకీయ స్వార్థాల కోసం పదవ తరగతి ప్రశ్నా పత్రాలు లీకేజ్ చేయడం చాలా సిగ్గుచేటని, దానికి కారకులైన నింది తులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలో శివ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ఎంతో పగ డ్బందీగా పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో కొందరు బీజేపీ నాయకులు స్వార్ధ రాజకీయాల కోసం పేపర్లను లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో సహా అరెస్ట్ అయిన ఐదుగురిని కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రావడం కోసం అనేక ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం అందరికీ తెలిసిందేనని, నిరుద్యోగులు ఆ ఉద్యోగాల కోసం పట్టణ కేంద్రాలకు వెళ్లి లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లో దారపోసి ప్రిపరేషన్ అవుతున్న తరుణంలో లీకేజీలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 11న ఇంది రా పార్కులో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నిరుద్యోగులు అందర్నీ ఐక్యం చేసి నిరసన మహా నిరహారా దీక్ష కార్యక్రమం తలపెట్టామన్నారు. విద్యార్థులు నిరుద్యోగ యువకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించి మరల ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారం జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సునీల్, శంకర్, రవితేజ, బాలేశ్వర్, సుమంత్ శివ, కేశవ్, స్వామి, రాజ్‌కుమార్, సాయి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం నుండి తొలగించడాన్ని పునరాలోచించాలి

తెలం గాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్

నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజీకి బాధ్యులుగా చేస్తూ సబియా మదహత్ అనే ఉపాధ్యా యురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని ఈ నిర్ణయాన్ని వెంటనే పునర్ పరిశీలన చేయాలని తెలం గాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మీసా కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు ఎండి నైముద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కేంద్రం లో పదవ తరగతి పరీక్ష సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్ కావడంతో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని అది ముం దస్తు పథకం ప్రకారం జరిగిందన్నారు. ఇది భద్రత వైఫ ల్యం తప్ప, ఇన్విజిలేటర్ ప్రోద్భలంతో జరిగింది కాదన్నా రు. సబియా మదాహత్ న ఉద్యోగం నుండి తొలగించడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు నైముద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి మార్బుల్ పాషా, అడ్వైజర్ వహీద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ భాష బిన్ అలీ ,సహాయ కార్యదర్శి సలీం, టీఎస్ మీసా నాయకులు మొహమ్మద్ రహీం, షేక్ దావూద్, మహమ్మద్ పాషా, ఖైరునిషా బేగం, జాహిద్ ,షరీఫ్ ,ఏంజెల్ ,కమర్ సుల్తానా, సాజిదా బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌లో

మరో ముగ్గురికి చోటు..

నవతెలంగాణ-మహాదేవపూర్



ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌లో మరో ముగ్గురికి చోటు లభించింది. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పలిమెల మండలం సాక్షి రిపోర్టర్ సోన్నారి రామయ్యను, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మహాదేవపూర్ మండలానికి చెందిన జనం సాక్షి రిపోర్టర్ మోతే సాంబయ్యను, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కాళేశ్వరంకు చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ రేవెల్లి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు బండ మోహన్, అంబాల సంపత్ గురువారం ఎన్నిక ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ జిల్లా కమిటీలోస్థానం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట







బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పస్రా సెంటర్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆవిష్కరించారు. సీనియర్ కార్యకర్త, నాయకులు అక్కయ్య చౌదరిని, పస్రాలో కొమరపాలెం ధర్మా రావును సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, పార్లమెంటు కో కన్వీనర్ తక్కిళ్ళపల్లి దేవేందర్ రావు హాజరై మాట్లాడారు. వలపదాసు రవిశంకర్, ఆకు తోట ప్రవీణ్, శ్యామల శ్రీనివాస, గౌరీ శంకర్, దావల స్వప్న, గోరంట్ల, పున్నమి శ్యామల, కర్ర సాంబశివారెడ్డి, మెరుగు సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడ్, కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు గాజుల కష్ణ గౌడ్, పలు గ్రామాల్లో గ్రామ కమిటీల అధ్యక్షులు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పార్టీ జెండాలు ఆవష్కరించారు. గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని పార్టీ శ్రేణులు కష్టపడాలని పిలుపునిచ్చారు. అల్లే జనార్దన్, ఎం.డి.యాకుబ్ పాషా, లొంక రాజు, రామిడి సురేష్, దంతనపల్లి నరేందర్, మద్దిని కష్ణమూర్తి, బోనగిరి యాదగిరి, నాగుల్ మీరా, చీకట్ల యాకస్వామి, సాధనపెల్లి సమ్మయ్య, జవంగుల రవీంద్ర, వడ్లకొండ సాంబయ్య, రామాటెంకి సమ్మయ్య, ఎస్.కె అమ్రోజ్, లొడిగ మధుకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెంకటాపూర్ : బీజేపీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండలంలోని నల్లగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా జవహర్ లాల్ పార్టీ జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్త సైతం ప్రధాని పదవి చేపట్టేందుకు తమ పార్టీలో అవకాశం ఉంటుందన్నారు. బీజేపీ తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కషి చేయాలన్నారు. నాయకులు మందల చిన్న వెంకట రమణారెడ్డి, బండి సమ్మయ్య, భూక్యరాజు నాయక్, బల్ల రవి,బానోత్ రవికుమార్, గువ్వ సాంబయ్య, అజ్మీర సోనాసింగ్, మునిగంటి తిరుపతిరెడ్డి, భూక్య కపాన్వేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురు వారం మండలకేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు మంత్రి రాజేందర్, బొల్లం కిషన్ సూరం మహేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గో మోస సంతోష్ , గుజ్జుల శంకర్ ఎమ్మార్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుడే శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్, ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్, సన్నారి శ్యామ్, బల్ల సంపత్, తుపాకుల రాజు, శ్యామల ప్రశాంత్ నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కెసిఆర్ అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకే అక్రమ అరెస్ట్‌లు

బీజేవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాదిరి శ్రీకాంత్

నవతెలంగాణ -తాడ్వాయి



అక్రమ అరెస్టులతో ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరని, కెసిఆర్ అవినీతి అక్రమాల ప్రశ్నించేందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని బీజేవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాదరి శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ని యంత పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారం కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన మూడో విడత ప్రజా సంకల్ప యాత్ర నిలిపివేసే కుట్రలో భాగంగా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించాడన్నారు. ప్రజా చైతన్యాన్ని ఎవరు అడ్డు కోరని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామన్నారు. బిజెపికి బ్రహ్మారథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకులు ఎంతమందిని, ఎన్ని అరెస్టులు అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-సంగెం

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన పార్టీ కార్యాలయం (ధర్మారం)లో పార్టీ జెండాను వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆవిష్కరించి,కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన సామాజిక న్యాయ వరోత్సవ కార్యక్రమాలు బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్కరు తప్పకుండా నిర్వర్తించాలని కోరారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ సందేశం వీక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,పూర్వ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్,రాధారపు శివకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శులు గాడిపెల్లి రాజేశ్వరరావు, బాకం హరిశంకర్,జిల్లా అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,గట్టికొప్పులరాంబాబు,జిల్లా కోశాధికారి పగడాల రాజకుమార్,వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, సీనియర్ నాయకులు జలగం రంజిత్‌రావు, వరంగల్ తూర్పు , పరకాల నియోజకవర్గ కన్వీనర్‌లు పొట్టి శ్రీనివాస్ గుప్తా, ముల్క ప్రసాద్,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్ని,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, సతీష్, విష్ణు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగెం : భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ జెండాను సంగెం మండల కేంద్రంలో అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి బూత అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ 43వ దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. శక్తి కేంద్ర ఇన్చార్జీలు మోర్చా అధ్యక్ష కార్యదర్శులు బూత్ కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు తరువాత సంగెం మండలంలోని పార్టీ జెండాను సంగెం మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి గారు ఆవిష్కరించారు. మండలంలో ఈ కార్యక్రమానికి విచ్చేసిన గొర్ల కాపరుల సంఘం కన్వీనర్ జక్కవేరాలు,శక్తి కేంద్ర ఇన్చార్జీలు వేలూరి నరేందర్ విష్ణు బూత్ అధ్యక్షులు మెట్టుపల్లి రవి,రావుల కొమ్మాలు, సోషల్ మీడియా కన్వీనర్ రంగరాజు కష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : బిజెపి 43వ ఆవిర్భావ వేడుకలను ఆపార్టీ శ్రేణులు గురువారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పసుపుగా జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ద్రాల పరమేశ్వర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోట సతీష్, కోమకుల నాగరాజు, సుతారి గోపి, కొడారి రవి తదితరులు పాల్గొన్నారు.

14వ డివిజన్ ఆధ్వర్యంలో...

వరంగల్ వ్యవసాయ మార్కెట్ మరియు ఎన్టీఆర్ నగర్ కాలనీలో జరిగిన బిజెపి ఆవిర్భావ వేడుకలకు 14వ డివిజన్ అధ్యక్షుడు కొత్తకొండ రాజు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు పార్టీ శ్రేణులు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లంశెట్టి వీరస్వామి, ఓర్సు దేవేందర్, కాశెట్టి చందు, పిట్ట సరస్వతి, దండు చక్రపాణి, కూచన బిక్షపతి, కిషన్, ప్రవీణ్, రాజు, సమ్మయ్య, నాగరాజు, చిరంజీవి, సుజాత, అపర్ణ, దేవిక, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : బిజెపి పార్టీ కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారిని చైతన్యవంతులను చేసి రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ అధికారం చేపట్టేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి పిలుపునిచ్చారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బూత అధ్యక్షులు పున్నం సాంబయ్య పార్టీ జెండాను ఎగరవేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొగిలి భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక కార్యకర్త దేశ సేవలో, సామాజిక సేవలో లీనమైపోతారని అన్నారు. పార్టీలో పని చేయడం సైనిక దళంలో పనిచేసిన భావనను కలిగిస్తుందన్నారు.

సైనిక దళంలో పనిచేసే సైనికుడు ఎంత క్రమశిక్షణతో ఉంటాడో, పార్టీ కార్యకర్త కూడా క్రమశిక్షణ కలిగి ఉంటాడని, సాధారణ కార్యకర్త కూడా ప్రధానమంత్రి స్థాయికి ఎదిగే పరిస్థితి బీజేపీలో మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నాయకులు ఉప్పురాజు, రామకష్ణ, మల్లారెడ్డి, రాకేష్ రెడ్డి, సుమన్, రాజశేఖర్, కిషన్ పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో పార్టీ జెండాలను ఎగురవేశారు.

ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతు కలను అణచివేస్తూ రజాకార్ల పాలనను కొనసాగిస్తున్నాడని, కెసిఆర్ పాలనకు అంతం తప్పదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అన్నారు. బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని గూడెప్పాడు సెంటర్లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, మండల కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ సాయి కష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు వేముల సాయి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దర గోపాల్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షు లు మన్యం రాజిరెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బలబద్ర దినేష్, కో కన్వీనర్ కామగాని కిరణ్, పోగుల యాదగిరి పాల్గొన్నారు.

నేరాల అదుపులో విద్యార్థుల పాత్ర కీలకం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. గురువారం రోజున కాకతీయ మహిళా డిగ్రీ కాలేజీ,నక్కలగుట్ట, హన్మకొండలో దాదాపు500 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనపుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, షీ టీమ్ మొబైల్ నంబర్సు సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కి ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని, అలా పంచు కోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఈ.రాంచందర్ మాట్లాడుతూ నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్లు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ వంశీకష్ణ , భరోసా టీమ్ నుండి రజిత, నవ్యసాగరిక,నీరజ,కాలేజీ లెక్చరర్స్ సంతోష్ బాబు, అరుణ, పద్మావతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులుగా చక్రపాణి

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరు గ్రామానికి చెందిన మోకినపల్లి చక్రపాణిని బిఎస్పి పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర బీఎస్పీ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షులుగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామికి ఉద్యమ జైభీమ్‌లు తెలుపుతున్నానని, బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అంబేద్కర్ జీవిత చరిత్రపై ఎస్ఎంసి చైర్మన్ బాల్య రమేష్ బాబు ఆధ్వర్యంలో 8, 9 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సుమారు 30 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని అంబేద్కర్ జీవిత చరిత్ర వ్యాసం రూపంలో వ్రాయడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థుల ప్రతిభను హారం ఆధారంగా తీసుకొని బహుమతులు అందజేయబడతాయని ఎస్ఎంసి చైర్మన్ బాల్య రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



నీరు అందకపాయే.... పొలం ఎండుతుండే!!!

వరి చివరి దశలో నీరు అందక రైతుల ఆవేదన - చివరి ఆయకట్టుకు నీరందించాలి



నవతెలంగాణ-ఖానాపురం

వరి పొలాలకు నీటిపారుదల కాలువలలో తుంగ, నాచు, గుర్రపు డెక్కలు ఎక్కువగా పెరగడంతో నీటిపారుదల నిలిచిపోయి,చివరి ఆయకట్టు పొలాలకు నీరు పారక నెర్రెలు పారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వేసవి ప్రభావం పంట పొలాలపై పడింది!! వివరాల్లోకి వెలితే ఖానాపురం మండల రైతాంగం మొత్తం పాకాల సరస్సు మీద ఆధారపడి వేల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు సరిపడా నీరు అందించాలని ఉద్దేశంతో గోదారి జలాలను పాకాల సరస్సుకు తరలించారు. పాకాల ఆయకట్టు రైతులకు సంగెం కాలువ, తుంగబంధం, మాటు వీరారం, పసునూరు కాలువల ద్వారా రైతు పొలాలకు నీరు పారుతుంది. అయితే తుంగబంధం కాలువ ద్వారా దుంపిల్ల పాయ కాలువ నుండి నీరు పారుదల చివరి ఆయకట్టు వరకు అందకపోవడంతో రైతుల పొలాలు చివరి దశలో ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. తుంగబంధం చివరి ఆయకట్టు వరకు నీరు రాకపోవడంతో వరి పొలాలు పొట్ట దశలో ఎండిపోయి,పొలాలు నెర్రెల పడి బీడుగా మారుతున్నాయి.

పొలాల నీటిపారుదలకు కాలువలే మార్గమని ప్రత్యామ్నాయం వేరేది లేదని రైతులు తెలుపుతున్నారు. గత నెలలో కురిసిన వడగండ్ల వానకు కొంత మేరకు నష్టపోయిన రైతులు, పొలాలకు నీరందక పూర్తిగా నష్టపోతున్నామని పెట్టు పెట్టిన పెట్టుబడి రాక పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస పోయే పరిస్థితి వస్తుందని మనోభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆయకట్టు మొత్తానికి పూర్తి తైబందీని ఖరారు చేయడంతో వరి సాగు ఎక్కువ విస్తీర్ణంలో చేశారని వేసవి కాలం సమీపించడంతో పాటు పంట పొట్ట దశలో పొలాలకు ఎక్కువగా నీరు అవసరం అవుతుందని రైతులు తెలిపారు. దుంపిల్ల కాలువ సుమారు 300 మీటర్లు మరమ్మత్తులు చేయలేదని పూర్తిస్థాయిలో మరమత్తులు చేస్తే చివరి ఆయకట్టు పంట పొలాలకు నీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దుంపిల్ల గడ్డకు సుమారు 4000 ఎకరాలు ఉందని, నీరు అందక మొత్తం వరి పొలాలు చివరి దశలో ఎండిపోతున్నాయని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఎండిపోతున్న పొలాలకు దుంపిల్ల కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నిరందించాలని రైతులు వేడుకుంటున్నారు.